(PRGI NO: APTEL / 2023 / 88653)
పబ్లిక్ వ్యూ
తెలుగు దిన పత్రిక PUBLIC VIEW TELUGU DAILY
విలేకరులు కావలెను
తెలుగు పత్రికారంగంలో సంచలన వార్తలతో దూసుకెళ్తున్న పబ్లిక్ వ్యూ తెలుగు దినపత్రికకు అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రిపోర్టర్లు కావలెను.
మీ రెజ్యూమ్ కింద వాట్సాప్ నెంబర్ కు పంపండి
9701132982

(PRGI NO: APTEL / 2023 / 88653)

# పబ్లిక్ వ్యూ

తెలుగు దిన పత్రిక PUBLIC VIEW TELUGU DAILY

సంపుటి : 2 సంచిక : 79 పేజీలు :8 సంపాదకులు : చిరికి లోకేశ్వరరావు ప్రచురణ : అనకాపల్లి శనివారం 6 డిసెంబర్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :2 ISSUE :79 PAGES :8 EDITOR : CHIRIKI LOKESWARA RAO PUBLISHED FROM :ANAKAPALLI SAT 6 DECEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Kakinada,Eluru,Vijayawada,Guntur, Ongole, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# ప్రైవేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లల్లోని టీచర్లే బెస్ట్

- ప్రభుత్వ బడుల్లో 18 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని వెల్లడి
- విదేశీ విద్య కోసం 'కలలకు రెక్కలు' పథకం కింద పావలా వడ్డీకే రుణాలు
- మూడేళ్లలో ఏపీ విద్యారంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని హామీ
- విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు ఇన్నోవేటర్స్ సమ్మిట్





పబ్లిక్ వ్యూ డెస్క్:ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులపై ఉపాధ్యాయులు ఎక్కువ శ్రద్ధ చూపే అవకాశం ఉందని, ప్రభుత్వ టీచర్లే ఉత్తమమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ బడుల్లో ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి మెరుగ్గా ఉందని, ప్రతి 18 మంది విద్యార్థులకు ఒక టీచర్ అందుబాటులో ఉండగా, ప్రైవేట్ పాఠశాలల్లో 25 మందికి ఒకరే ఉన్నారని ఆయన గణాంకాలతో సహా వివరించారు. పార్వతీపురం మన్యం జిల్లా, భామినిలోని ఏపీ మోడల్ హైస్కూల్‌లో నిర్వహించిన “మెగా పేరెంట్ టీచర్ మీటింగ్-3.0” కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, రాష్ట్ర విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, “గత ప్రభుత్వం ఉపాధ్యాయులను అవమానించింది, మద్యం షాపుల వద్ద డ్యూటీలు వేసింది. కానీ మా ప్రభుత్వం టీచర్లకు గౌరవం ఇస్తుంది. మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయులను నియమించాం. పారదర్శకంగా బదిలీలు చేపట్టాం. టీచర్లను గౌరవించే బాధ్యత మాది, పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులది,” అని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..



## భారత్, రష్యా మధ్య 2030 వరకు వాణిజ్య విస్తరణకు ఒప్పందం

- ద్వైపాక్షిక సహకారంపై మోదీ-పుతిన్ సంయుక్త ప్రకటన...
- 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం లక్ష్యం
- భారత్‌కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని పుతిన్ హామీ
- యూరియా, షిప్పింగ్, ఆహార భద్రత రంగాల్లో కీలక అవగాహన ఒప్పందాలు
- ఇండియా నేతృత్వంలోని ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్‌లో చేరనున్న రష్యా

పబ్లిక్ వ్యూ డెస్క్:భారత్, రష్యా మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న వ్యూహాత్మక బంధం మరో చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఇరు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో

వివరాలు 2లో..




## ఒక్కోసారి ఉపాధ్యాయులను చూస్తే నాకు బాధేస్తుంది

- చిలకలూరిపేటలో పేరెంట్-టీచర్స్ మీటింగ్‌కు హాజరైన పవన్ కల్యాణ్
- ఉపాధ్యాయులు దైవసమానులని, వారిని గౌరవించాలని సూచన
- ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి
- పాఠశాలకు 25 కంప్యూటర్లతో లైబ్రరీ ఏర్పాటు చేస్తానని హామీ
- 'డొక్కా సీతమ్మ' మధ్యాహ్న భోజన పథకంతో నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్న పవన్

“ఉపాధ్యాయులను చూస్తే ఒక్కో సారి నాకు బాధేస్తుంది. ఇంట్లో ఇద్దరు బిడ్డలుం టేనే, వారిని స్కూలుకు పంపితే కాసేపు ప్రశాం తంగా ఉంటుం దని తల్లిదండ్రులు అనుకుం టారు. అలాంటిది, ఒకే గదిలో అంతమంది పిల్లల అల్లరిని భరిస్తూ,

వివరాలు 2లో..

## కాలపరీక్షకు నిలిచిన స్నేహం: ప్రధాని మోదీ



ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఇరు దేశాల సంబంధాలు అనేక చారిత్రక మైలురాళ్లను చేరుకుంటున్న తరుణంలో అధ్యక్షుడు పుతిన్ పర్యటన జరగడం సంతోషంగా ఉందన్నారు. “గత పదేళ్లలో ప్రపంచం ఎన్నో ఒడిదొడుకులను

వివరాలు 2లో..

## మరోసారి విదేశీ పర్యటనకు మంత్రి నారా లోకేశ్... భారీ పెట్టుబడులే టార్గెట్

- రాష్ట్రానికి పెట్టుబడుల కోసం మంత్రి లోకేశ్ విదేశీ పర్యటన
- డిసెంబర్ 6 నుంచి 10 వరకు అమెరికా, కెనడాలో టూర్
- పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్న లోకేశ్
- కూటమి ప్రభుత్వం వచ్చాక లోకేశ్ కు ఇది రెండో అమెరికా పర్యటన

పబ్లిక్ వ్యూ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. డిసెంబర్ 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఆయన అమెరికా, కెనడా దేశాల్లో పర్యటించనున్నారు. పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులతో సమావేశమై రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వివరించనున్నారు. పర్యటనలో భాగంగా డిసెంబర్ 6న లోకేశ్ అమెరికాలోని డల్లాస్‌లో జరిగే తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం 8, 9 తేదీల్లో శాన్ ఫ్రాన్సిస్కో వేదికగా పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతారు. 10వ తేదీన కెనడాలోని టొరంటోలో పర్యటించి అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి లోకేశ్ అమెరికాలో పర్యటించడం ఇది రెండోసారి. గత 18 నెలల కాలంలో పెట్టుబడుల సాధన కోసం లోకేశ్ అమెరికా, దావోస్, సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో విస్తృతంగా పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకున్న బ్రాండ్ ఇమేజ్, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూల వాతావరణాన్ని వివరించడంలో ఈ పర్యటనలు విజయం సాధించాయి. ఇటీవల విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు (పార్టనర్‌షిప్ సమ్మిట్)కు భారీగా పెట్టుబడులు తరలిరావడంలో

వివరాలు 2లో..





## పాన్ మసాలాపై కొత్త సెస్సు.. బిల్లుకు లోక్ సభ ఆమోదం

- పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు
- జాతీయ భద్రత, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉపయోగించాలని నిర్ణయం
- సెస్సును రాష్ట్రాలతో కలిసి పంచుకుంటామని వెల్లడి

పబ్లిక్ వ్యూ డెస్క్:పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధిస్తూ, తద్వారా వచ్చే నిధులను జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి వినియోగించాలని ప్రతిపాదించే 'హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిల్లు-2025'ను లోక్‌సభ శుక్రవారం ఆమోదించింది. పాన్ మసాలా కంపెనీలపై

వివరాలు 2లో..

## నాన్న నా పీటీఎంకు ఎప్పుడూ రాలేదు... కానీ మీరు అదృష్టవంతులు

- మెగా పీటీఎం వేదికగా విద్యారంగంపై లోకేశ్ కీలక వ్యాఖ్యలు
- ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తల్లి త్యాగాన్ని గుర్తు చేసిన లోకేశ్
- పాఠశాలల నుంచి రాజకీయాలను పూర్తిగా దూరం చేశామని స్పష్టీకరణ
- విద్యా సంస్కరణల కోసం పవన్ కల్యాణ్ సలహాలు తీసుకుంటున్నామన్న మంత్రి

పబ్లిక్ వ్యూ డెస్క్:“మిమ్మల్ని చూస్తుంటే నా పాఠశాల రోజులు గుర్తొస్తున్నాయి. మాది క్లాసులో అల్లరి బ్యాచ్. మా టీచర్ ఎప్పుడూ అమ్మకు ఫిర్యాదు చేసేవారు. మా నాన్న నా పేరెంట్-టీచర్ మీటింగ్‌కు (పీటీఎం) ఎప్పుడూ రాలేదు. కానీ, ఈ రోజు మీ పీటీఎంకు ఏకంగా ముఖ్యమంత్రే వచ్చారు. ఈ విషయంలో మీరంతా చాలా అదృష్టవంతులు” అని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి,

వివరాలు 2లో..




## దేవాలయాల సంపద దేవుడిదే.. బ్యాంకులకు వాడొద్దు సుప్రీంకోర్టు సంచలన తీర్పు



- గుడి డబ్బును సహకార బ్యాంకుల కోసం వాడరాదని ఆదేశం
- కేరళ హైకోర్టు తీర్పును సమర్థించిన సర్వోన్నత న్యాయస్థానం
- ప్రజల నమ్మకాన్ని బ్యాంకులు చూరగొనాలని జస్టిస్ సూర్యకాంత్ హితవు

దేవాలయాల ఆస్తులు, సంపదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక సంచలన తీర్పు వెలువరించింది. ఆలయాల సంపద దేవుడికే చెందుతుందని, దాన్ని సహకార బ్యాంకుల మనుగడ కోసం వినియోగించరాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ విషయంలో కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ ఈ ఆదేశాలు జారీ చేసింది.దేవాలయానికి చెందిన డిపాజిట్లను

వివరాలు 2లో..

## గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి

- ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ
- 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరుకావాలని ఆహ్వానం
- డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో సదస్సు నిర్వహణ
- దావోస్ సమ్మిట్ తరహాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడి



పబ్లిక్ వ్యూ డెస్క్:తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరుకావాల్సిందిగా చంద్రబాబును ఆయన ఆహ్వానించారు. శుక్రవారం అమరావతిలోని ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ వేదికగా ఈ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఈ సదస్సును ప్రపంచ ప్రఖ్యాత దావోస్ సదస్సు తరహాలో నిర్వహిస్తున్నామని చంద్రబాబుకు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రముఖ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు,

వివరాలు 2లో..

# ఒక్కోసారి ఉపాధ్యాయులను చూస్తే నాకు బాధేస్తుంది

- మొదటి పేజీ తరువాయి
వారిని క్రమశిక్షణలో పెడుతూ పాఠాలు చెప్పాలంటే ఉపాధ్యాయులు ఎంత అలసిపోతారో ఆలోచించండి" అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విద్యార్థులు తమ గురువుల కష్టాన్ని అర్థం చేసుకోవాలని, వారి పట్ల గౌరవంగా మెలగాలని సూచించారు.
పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని శ్రీ శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్ (ఆత్మీయ సమావేశం)లో పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఉపాధ్యాయులు కొన్నిసార్లు విసుక్కుంటారు, అవసరమైతే చిన్న దెబ్బ వేస్తారు. మనం వారి చేత దెబ్బ కొట్టించుకోకుండా వినయంగా ఉంటే, వాళ్ళకి సగం బరువు తగ్గించినవాళ్లం అవుతాం. జీవితంలో ఉన్నత స్థానానికి రావాలంటే గురువుల దీవెనలు ఎంతో అవసరం" అని విద్యార్థులకు హితవు పలికారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయులదే కీలక స్థానమని, అలాంటి గురువులు దైవసమానులని కొనియాడారు. ఆడపిల్లలను కొంతవరకే చదివించి పెళ్లి చేసేయాలనే ఆలోచనను తల్లిదండ్రులు వీడాలని సూచించారు. జుబేదా, రిహానా వంటి చిన్నారుల మేధస్సు దేశానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించాలని కోరారు.
శారీరక దారుఢ్యానికి వ్యాయామం ఎంత అవసరమో, మానసిక దారుఢ్యానికి పుస్తకాలు చదవడం కూడా అంతే ముఖ్యమని పవన్ కల్యాణ్ నొక్కిచెప్పారు. Books are the training weights for your mind ఒక లక్షమంది మెదళ్లను కదిలించే శక్తి చదువుకు ఉంది" అని వ్యాఖ్యానించారు. ఇటీవల పిఠాపురం స్కూల్‌లో ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన
చిన్న గొడవను కొందరు రాజకీయ లబ్ధి కోసం కుల గొడవగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని, అందుకే పిల్లల విషయంలో తల్లిదండ్రుల ప్రమేయం చాలా అవసరమని స్పష్టం చేశారు. ఆడపిల్లలకు చదువుతో పాటు ఆత్మరక్షణ విద్యలు కూడా అవసరమని, మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తున్న ఉపాధ్యాయురాలు గౌస్యను ప్రత్యేకంగా అభినందించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, బలవర్ధకమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. అంతేకాదు, పాఠశాలకు గది నిండా పుస్తకాలు, 25 కంప్యూటర్లతో ఒక లైబ్రరీని ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రైవేట్ కంటే ప్రభుత్వ స్కూళ్లల్లోని టీచర్లే బెస్ట్

- మొదటి పేజీ తరువాయి
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని అందరూ కోరుకునే పరిస్థితిని తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**'కలలకు రెక్కలు'.. విదేశీ విద్యకు భరోసా**

రాష్ట్రంలోని విద్యార్థులు ఉన్నత, విదేశీ విద్యకు దూరమవ్వకూడదనే లక్ష్యంతో 'కలలకు రెక్కలు' అనే సరికొత్త పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకం కింద విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు అయ్యే ఖర్చు మొత్తాన్ని పావలా వడ్డీకే రుణంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు తమ ఆశయాలను చంపుకోవాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాబోయే మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానానికి దేశంలోనే ప్రథమ స్థానం దక్కేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా, విద్యాశాఖను సమర్థంగా నిర్వహిస్తున్నారంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను చంద్రబాబు అభినందించారు.

**ఆవిష్కరణలకు పెద్దపీట.. ఇన్నోవేటర్స్ సమ్మిట్**

విద్యార్థుల్లో సృజనాత్మకతను, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వచ్చే ఏడాది జనవరిలో "స్టూడెంట్స్ ఇన్నోవేటర్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్" నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. ఏడో తరగతి నుంచే విద్యార్థులను వినూత్నంగా ఆలోచించేలా తీర్చిదిద్దుతామని, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో వారి ప్రతిభను గుర్తించి పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యే అవకాశం కల్పిస్తామని చెప్పారు.
భామిని మోడల్ స్కూల్‌లోని ల్యాబ్స్‌ను పరిశీలించిన ఆయన, 'క్లిక్కర్ టూల్' ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసే విధానాన్ని ప్రశంసించారు. 'స్కై, మౌంటెన్, స్టీమ్'గా విద్యార్థులను వర్గీకరించి, వారి బలాబలాలకు అనుగుణంగా బోధన చేయడం మంచి ఫలితాలనిస్తుందన్నారు.

**విలువలతో కూడిన విద్య.. సంపూర్ణ వికాసం**

చదువుతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగానే చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలను విద్యార్థులకు అందిస్తున్నామని చెప్పారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం కోసం 'డొక్కా సీతమ్మ' పథకాన్ని, రాజకీయ రంగులు లేని స్టూడెంట్ కిట్లను అందిస్తున్నామని గుర్తుచేశారు. శనివారం 'నో బ్యాగ్ డే' వంటి కార్యక్రమాలతో విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకునే వాతావరణం కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం సీఎం, మంత్రి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

# మరోసారి విదేశీ పర్యటనకు మంత్రి నారా లోకేశ్... భారీ పెట్టుబడులే టార్గెట్

- మొదటి పేజీ తరువాయి
ఈ పర్యటనలు కీలక పాత్ర పోషించాయని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో లోకేశ్ అమెరికాలో పర్యటించడం ద్వారా గూగుల్ ను రాష్ట్రానికి రప్పించగలిగారు. ఈసారి కూడా లోకేశ్ భారీ పెట్టుబడులు సాధించుకువస్తారని కూటమి ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

# గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి

- మొదటి పేజీ తరువాయి
వివిధ రంగాలకు చెందిన నిపుణులు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున అధికారికంగా ఆహ్వానాన్ని అందించిన కోమటిరెడ్డి, సమ్మిట్ ప్రాధాన్యతను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

# దేవాలయాల సంపద దేవుడిదే.. బ్యాంకులకు వాడొద్దు

- మొదటి పేజీ తరువాయి
తిరిగి చెల్లించాలని కేరళ హైకోర్టు ఆదేశించడాన్ని సవాలు చేస్తూ అక్కడి సహకార బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా కేరళ హైకోర్టు తీర్పులో ఎలాంటి పొరపాటు లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "సహకార బ్యాంకులను కాపాడటానికి గుడి డబ్బును ఉపయోగిస్తారా? దేవుడి డబ్బు కేవలం ఆలయ ప్రయోజనాల కోసమే వాడాలి. అది బ్యాంకులకు ఆదాయ మార్గం కాకూడదు" అని ఆయన అన్నారు. కస్టమర్ల నుంచి డిపాజిట్లు రాబట్టుకోలేకపోవడం అనేది సహకార బ్యాంకుల సమస్య... అందుకు దేవుడి సొమ్మును వాడటం సరికాదని హితవు పలికారు. ప్రజల నుంచి నమ్మకాన్ని పొందడంలో బ్యాంకులు విఫలమైతే అది వాటి సమస్యేనని పేర్కొంటూ, సహకార బ్యాంకుల పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. దేవాలయాల డిపాజిట్లను తిరిగి ఇవ్వాల్సిందేనని స్పష్టం చేస్తూ కేరళ హైకోర్టు తీర్పును సమర్థించింది.

# నాన్న నా పీటీఎంకు ఎప్పుడూ రాలేదు... కానీ మీరు అదృష్టవంతులు

- మొదటి పేజీ తరువాయి
ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ భావోద్వేగంగా అన్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా తాను తన కుమారుడు దేవాన్ష్ పీటీఎంకు తప్పకుండా వెళతానని తెలిపారు. తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గంలోని భామిని ఏపీ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన 'మెగా పీటీఎం 4.0' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

**ఆయన తల్లి త్యాగం మరువలేనిది**

చదువు విలువను, తల్లిదండ్రుల త్యాగాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా మంత్రి లోకేశ్ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితంలోని ఒక ముఖ్య ఘట్టాన్ని వివరించారు.
"ఒకప్పుడు మన దేశాన్ని బ్రిటిష్ వారు పాలిస్తున్న రోజుల్లో, సుబ్బమ్మ అనే తల్లి తన కొడుకుని ఎంతో కష్టపడి చదివించింది. ఒకసారి కొడుకు ఫీజు కోసం మూడు రూపాయలు కట్టాల్సి రాగా, ఆమె వద్ద డబ్బులు లేవు. తన పుట్టింటి వారు ఇచ్చిన పట్టుచీరను తాకట్టు పెట్టి ఆ ఫీజు కట్టింది. తల్లి పడిన ఆ కష్టాన్ని చూసిన కొడుకు పట్టుదలతో చదివి బారిస్టర్ అయ్యారు. పత్రికా సంపాదకుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా బ్రిటిష్ వారిని ఎదిరించి నిలిచారు. స్వాతంత్ర్యం వచ్చాక సమైక్య ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనే మన టంగుటూరి ప్రకాశం పంతులు గారు. తల్లిదండ్రుల త్యాగాల వల్లే మనం ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామని, వారి కలలను నిజం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని" లోకేశ్ విద్యార్థులకు హితవు పలికారు.

**పాఠశాలల్లో రాజకీయాలకు ఫుల్ స్టాప్**

విద్యావ్యవస్థను రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దుతున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. "పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్నది మా ప్రభుత్వ విధానం. అందుకే ఇప్పుడు ఏ పాఠశాలలోనూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లేదా నా ఫోటోలు కనిపించవు. పాఠశాల భవనాలకు పార్టీ రంగులు లేవు, రాజకీయ కార్యక్రమాలు లేవు. విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరుతో స్టూడెంట్ కిట్స్, డొక్కా సీతమ్మ గారి పేరుతో సన్న బియ్యంతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం" అని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని, వన్ క్లాస్ - వన్ టీచర్ విధానం, క్లిక్కర్ టెక్నాలజీ, పారదర్శక ఉపాధ్యాయ బదిలీలు, పాఠశాలలకు స్టార్ రేటింగ్స్ వంటివి అమలు చేస్తున్నామని తెలిపారు.
**పవనన్న సలహాలు ఇస్తున్నారు**విద్యావ్యవస్థలో సంస్కరణల కోసం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరంతరం సలహాలు, సూచనలు ఇస్తున్నారని లోకేశ్ తెలిపారు. "పవనన్నతో స్కూళ్ల స్థితిగతులపై చర్చిస్తున్నాం. మేమంతా ఒక టీమ్‌గా పనిచేస్తున్నాం. మేం యువకులం, ఉత్సాహవంతులం. మేం మిసైల్స్ అయితే, మాకు ముఖ్యమంత్రి చంద్రబాబు గారు జీపీఎస్ లాంటి వారు. ఆయన మాకు దిశానిర్దేశం చేస్తారు" అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, క్వాలిఫైడ్ టీచర్లు, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలతో పాటు ఆటలు, యోగా వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఏపీ ప్రజలు గర్వపడేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు కోన శశిధర్, విజయరామరాజు, బి.శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత్, రష్యా మధ్య 2030 వరకు వాణిజ్య విస్తరణకు ఒప్పందం

- మొదటి పేజీ తరువాయి
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం కీలక ఒప్పందాలపై ఏకాభిప్రాయానికి వచ్చారు. 2030 వరకు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని విస్తరించేందుకు ఉద్దేశించిన ఒక సమగ్ర ఆర్థిక సహకార కార్యక్రమానికి ఇరువురు నేతలు ఆమోదం తెలిపారు. ఈ చారిత్రక భేటీ అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియా సమావేశంలో మాట్లాడారు.

**అంబరాన్నంటే లక్ష్యాలు... కొత్త శిఖరాలకు వాణిజ్యం**

ఈ సమావేశంలో ఇరు దేశాలు అత్యంత ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకున్నాయి. 2025 నాటికి పరస్పర పెట్టుబడులను 50 బిలియన్ డాలర్లకు, 2030 నాటికి వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా యురేషియన్ ఎకనామిక్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని వీలైనంత త్వరగా ముగించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక, భారత్-రష్యా మధ్య వాణిజ్య సంబంధాలకు ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఇంధనం నుంచి ఎరువుల వరకు... ఒప్పందాల వెల్లువ**

ఈ సమావేశంలో ఇరు దేశాల నేతల సమక్షంలో పలు కీలక రంగాల్లో అవగాహన ఒప్పందాలు జరిగాయి. ముఖ్యంగా, అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థకు నిరంతరాయంగా ఇంధనాన్ని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అధ్యక్షుడు పుతిన్ హామీ ఇచ్చారు. ఇది భారతదేశ ఇంధన భద్రతకు ఎంతో కీలకమైన భరోసా. అదేవిధంగా, ఎరువుల రంగంలో ఒక పెద్ద ముందడుగు పడింది. రష్యాకు చెందిన ప్రముఖ సంస్థ 'యురాల్‌కెమ్' తో భారతీయ కంపెనీలు కలిసి రష్యాలో ఒక యూరియా ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇది ద్వైపాక్షిక పారిశ్రామిక సహకారంలో ఒక ముఖ్యమైన పరిణామం. దీనివల్ల భారత రైతాంగానికి ఎరువుల సరఫరా మెరుగుపడనుంది.
వీటితో పాటు ఆహార భద్రత, నౌకాయాన శిక్షణ, వైద్య శాస్త్రాలు, వినియోగదారుల రక్షణ, పోర్టులు, షిప్పింగ్ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు కూడా ఒప్పందాలు జరిగాయి. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ఖీూూా×%), రష్యాకు చెందిన వినియోగదారుల రక్షణ సంస్థ మధ్య కుదిరిన ఒప్పందం ఇరు దేశాల మధ్య ఆహార ఉత్పత్తుల వాణిజ్యానికి మరింత ఊతమిస్తుంది.

# కాలపరీక్షకు నిలిచిన స్నేహం: ప్రధాని మోదీ

- మొదటి పేజీ తరువాయి
చూసింది. ఈ గందరగోళం మధ్య కూడా భారత్-రష్యా స్నేహం కాలపరీక్షకు నిలిచింది. దాదాపు 25 ఏళ్ల క్రితం, అధ్యక్షుడు పుతిన్ మన వ్యూహాత్మక భాగస్వామ్యానికి పునాది వేశారు" అని మోదీ గుర్తుచేశారు. అంతర్జాతీయంగానూ సహకారాన్ని విస్తరిస్తూ, భారత్ నేతృత్వంలో ఏర్పాటైన 'ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్' ఫ్రేమ్‌వర్క్ ఒప్పందంలో చేరేందుకు రష్యా అంగీకరించింది. ఇది పర్యావరణ పరిరక్షణలో ఇరు దేశాల ఉమ్మడి నిబద్ధతకు నిదర్శనం. మొత్తంగా ఈ భేటీ, కేవలం రక్షణ, ఇంధనం వంటి సంప్రదాయ రంగాలకే పరిమితం కాకుండా, ఆర్థిక, పారిశ్రామిక, పర్యావరణ రంగాల్లోనూ భారత్-రష్యా బంధాన్ని కొత్త శిఖరాలకు చేర్చేందుకు బలమైన పునాది వేసింది.

# పాన్ మసాలాపై కొత్త సెస్సు.. బిల్లుకు లోక్ సభ ఆమోదం

- మొదటి పేజీ తరువాయి
సెస్సును ప్రతిపాదిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ప్రజారోగ్యం రాష్ట్రాల పరిధిలోని అంశం కాబట్టి, సెస్సు ద్వారా వచ్చే నిధులను రాష్ట్రాలతో పంచుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను జాతీయ భద్రత, ప్రజారోగ్యానికి వినియోగించనున్నట్లు తెలిపారు. పార్లమెంటు దిగువ సభలో ఈ బిల్లును మూజువాణి ఓటు ద్వారా ఆమోదించారు. పాన్ మసాలా, ఈ తరహా ఉత్పత్తులను తయారు చేసే యూనిట్లకు ఈ సెస్సు వర్తిస్తుంది. జాతీయ ఆరోగ్యం, జాతీయ భద్రత వంటి అంశాలకు ఈ నిధులను వినియోగిస్తామని ఆర్థిక మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం పాన్ మసాలాపై జీఎస్టీ గరిష్ఠ శ్లాబు అయిన 40 శాతం విధిస్తున్నట్లు ఆమె తెలిపారు.
ఈ సెస్సు వల్ల జీఎస్టీ రాబడిపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. తయారీ సామర్థ్యం ఆధారంగా ఈ సెస్సును విధిస్తామని పేర్కొన్నారు. 2010-14 మధ్య సెస్సుల రూపంలో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం 7 శాతంగా ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం 6.1 శాతానికి తగ్గినట్లు ఆమె వెల్లడించారు.

## సంపాదకీయం

# పవన్ ప్లాన్ మార్చినట్లుందిగా?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కూటమి ప్రభుత్వంలో పదవులను యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలన్న లక్ష్యంతో ఆయన ఉన్నట్లు కనపడుతుంది. ఈసారి గతం కంటే ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడానికి ఆయన సన్నద్ధమవుతున్నారు. అందుకే వరసగా జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. తనకున్న ఇమేజ్ తో పాటు పార్టీ బలగాన్ని కూడా పెంచుకుంటే నియోజకవర్గాలను వీలయినన్ని ఎక్కువ సంఖ్యలో తీసుకుని ప్రభుత్వంలో బలంగా మారేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆయన వ్యవహారశైలితో కనపడుతుంది.

**తన పని తాను చేసుకుంటూ పోతూనే...**

మౌనంగా ఉంటూ తన పని తాను చేసుకుంటూ పోతూనే ఉప ముఖ్యమంత్రిగా జిల్లాలతో పాటు జనసేనకు పట్టున్న ప్రాంతాల్లో ఈసారి ఖచ్చితంగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచి మొదలు పెడితే కానీ అప్పటికి అభ్యర్థులను ఖరారు చేయడంతో పాటు నమ్మకమైన నేతలు, క్యాడర్ మెచ్చిన లీడర్లు దొరకరు. అందుకోసం పవన్ కల్యాణ్ నియోజకవర్గాల వారీగా నివేదికలను తెప్పించుకుని తనకు సమయం దొరికినప్పుడల్లా వాటిని అధ్యయనం చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలు మాత్రమే కాకుండా కోస్తా జిల్లాలు, రాయలసీమలోని చిత్తూరు జిల్లాలోనూ పాగా వేయాలని చూస్తున్నారు.

**విభేదాల పరిష్కారానికి...**

అందుకు అవసరమైన యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని నిర్ణయించారు. అందుకే ముందుగా పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలకు చెక్ పెట్టే ప్రయత్నంలో ఉన్నారు. ఇందుకోసం విభేదాలను పరిష్కరించడానికి పదకొండు మందితో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వారే విభేదాలను పరిష్కరించుకుని ఆ నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయాలని చూస్తున్నారు. ప్రభుత్వంపై ఏమాత్రం వ్యతిరేకత ఉన్నా అది ప్రధాన పక్షమైన టీడీపీపై పడుతుందని, జనసేనపై తక్కువ ప్రభావం చూపుతుందని ఆయన అంచనా వేస్తున్నట్లుంది. అందుకే ఏ విషయంలోనూ పెద్దగా స్పందించకుండా తన శాఖల విషయంలోనే ఆయన ఎక్కువగా స్పందిస్తున్నారు. మరొకవైపు పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. మరి 2029 ఎన్నికల నాటికి పవన్ వ్యూహం ఏ మేరకు పనిచేస్తుందన్నది చూడాలి.

# మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు....

**చోడవరం (పబ్లిక్ వ్యూ) డిసెంబర్ 5:**చోడవరం నియోజకవర్గంలో చోడవరం బాలిక ఉన్నత పాఠశాల, గవర్నమెంట్ హై స్కూల్, జూనియర్ కాలేజీ, వడ్డాది హై స్కూల్ లలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉన్నట్లయితే ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చునని అలాగే తల్లిదండ్రులు పిల్లల కోసం కొంత సమయం కేటాయించి నట్లు అయితే వారి భవిష్యత్తు కోసం ప్రణాళికలు తయారు చేసుకోవచ్చుని తెలిపారు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు బాల్యవివాహాలపై పిల్లలకు అవగాహన కల్పించాలని లేనిపక్షంలో చట్టరీత్యా శిక్షార్హులు కాగలరని తెలిపారు మన కూటమి ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని పాఠశాలలలో టీచర్ల కొరత లేకుండా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల నియామకం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, ఎంపీపీ పెదబాబు, టౌన్ ప్రెసిడెంట్ ఎర్రంశెట్టి చిన్న, హాస్పిటల్ కమిటీ



చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, టిడిపి యువసేన సకురు కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లిబాబు, స్కూల్ కమిటీ చైర్మన్ గుమ్మడి సత్య సత్తిబాబు, గొర్లి శ్రీనివాస్ సుధాకర్ పప్పు శ్రీను, పెద్ద అచ్చిబాబు, వార్డు మెంబర్లు పట్నాల సంతోష్, రొంగలి దివ్య, చిటికెల నగేష్, ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు....

## పెదబోదుగల్లం హైస్కూల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 కి విశేష స్పందన

- ముఖ్య అతిధులుగా మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ గ్రామ సర్పంచ్ ఫాతిమున్నీషా బేగం
- ఆకట్టుకున్న చిన్నారుల పుస్తకప్రదర్శన







**నక్కపల్లి (పబ్లిక్ వ్యూ) డిసెంబర్ 5:**ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 కు విశేషస్పందన లభిస్తుంది.మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో శుక్రవారం హెచ్.ఎమ్.జయశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ మేరకు చక్కటి ప్రణాళికలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిధులుగా హాజరయిన స్థానిక గ్రామ సర్పంచ్ ఫాతిమున్నీషా బేగం, మండలవిద్యాశాఖాధికారి1 కే.నరేష్ లు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ముందుగా తల్లిదండ్రులు, ఎస్.ఎం.సీ సభ్యులకు ,గ్రామపెద్దలకు ఘనంగా స్వాగతం పలికారు.పాఠశాల ఆవరణమంతా మామిడితోరణాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. తరగతి ఉపాధ్యాయులు, విద్యార్థులకు అందిస్తున్న హెూలిస్టిక్ ప్రొగ్రస్ కార్డులు,గురించి,అసెస్ మెంట్, బుక్ లెట్ ల గురించి లీప్ యాప్ గురించి అవగాహన కల్పించారు. తరగతులవారీగా ఉపాధ్యాయులు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రగతిపై చర్చించారు.రుచికరరుచికరమైన భోజనం అందించారులి

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన గ్రంధాలయ పుస్తకప్రదర్శన పలువురు తల్లిదండ్రులకు ఆకర్షణగా నిలిచింది.వివిధ అంశాలకు సంబంధించిన 1500 పుస్తకాల తో కూడిన ప్రదర్శనను తిలకించి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తెలుగు కవులు, బోధనాభ్యసన ప్రక్రియలకు సంబంధించిన అంశాలను , చిత్రాలను చూసి తల్లిదండ్రులు ఆశ్చర్య చకితులయ్యారు. ఈ ప్రదర్శనలను ముఖ్య అతిధులు పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి ఎస్ ఆచార్యులు,ఎస్.ఫాల్గుణరావు,ఎ.వి ఎల్ .కుమారి, వి.పద్మావతి,శ్రీదేవి , నాగేశ్వరరావు తదితరులు పాల్గన్నారులి

## బాలికలకు ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ...



**చోడవరం(పబ్లిక్ వ్యూ ) డిసెంబర్ 5:**మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ బాలికలకు ఎంతో అవసరమని స్థానిక ఎమ్మెల్యేస్ రాజు చెప్పారు.
చోడవరంలో సమగ్ర శిక్ష అబియన్
గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాణి లక్ష్మీ బాయి ఆత్మరక్షణ నైపుణ్యంలో బాగంగా గర్ల్స్ సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రాం,
రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఫౌండర్ లక్ష్మి స్వరాజ్యం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు.
తైక్వాండో, కరాటే, కుంగ్ ఫూ, కిక్ బాక్సింగ్ శిక్షణ ప్రభుత్వ హైస్కూల్స్, కస్తూరభ గాందీ స్కూల్స్, జూనియర్ కళాశాల లో ఈ శిక్షణా నెల రోజుల నుండి నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మార్షల్ ఆర్ట్స్ పుస్తకాలు ప్రారంబించారు. ఈ సందర్భంగా బాలికలకు మార్షల్ ఆర్ట్స్ పై పలు సూచనలు చేశారు.
ఈ కార్యక్రమం లో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డెడ గంగధర్, విశాఖపట్నం జిల్లా తైక్వాండో వైస్ ప్రెసిడెంట్, ఉమ్మడి జిల్లా మార్షల్ ఆర్ట్స్ ఇన్ చార్జ్ పల్లం మురళికృష్ణ, ప్రభుత్వ హస్పెటల్ చైర్మన్ దేవరపల్లి వెంకటప్పారావు, ఇ ఓ సత్యనారాయణ,
జిల్లా కో ఆర్డినేటర్ చవల చంద్ర శేఖర్,ఉషూ కోచ్ పి గణేష్, కూంగ్ ఫూ కోచ్ షేక్ హుషేన్, తైక్వాండో, కిక్ బాక్సింగ్ కోచ్ లు కొనేటి కామేశ్వరరావు( నాని), గండెం గణేష్,నాగారాజు, లక్ష్మీ ప్రసన్న లు పాల్గొన్నారు....

## మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ మెంబర్ టి శ్రీనివాస్....



**చోడవరం (పబ్లిక్ వ్యూ )నవంబర్ 5:**
కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాల, ఎంపీపీ స్కూల్ ద్వారకా నగర్, కె కాలనీ స్కూల్ లలో పంచాయతీ సీనియర్ మెంబర్ టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలగాలని, అలాగే ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి కొంత సమయం కేటాయించి శ్రద్ధ తీసుకున్నట్లయితే విద్యార్థులకు దశ దిశ నిర్దేశం చేయవచ్చునని తెలియజేశారు అలాగే ఉపాధ్యాయులు తల్లిదండ్రులు బాల్యవివాహాలు చేయవద్దని సూచించారు అలా చేసినట్లయితే భవిష్యత్తులో అనేక అనారోగ్య సమస్యలతో పాటు శిక్షలకు పాల్పడతారని తెలిపారు అలాగే రెసిడెన్షియల్ స్కూల్లో ఉన్న విద్యార్థులు పట్ల మరింత శ్రద్ధ ఉపాధ్యాయులు చూపాలని లేనిచో అంటువ్యాధులకు గురికాక తప్పదని తెలియజేశారు ఈ విషయాలన్నీ పరిగణలోకి తీసుకున్నట్లయితే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామలక్ష్మి నాయుడు, గూనూరు ప్రభాకర్, స్కూల్ కమిటీ చైర్మన్ నేమాలహరి, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు...

## మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్న హెూం మంత్రి అనిత

**రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ పండగ వాతావరణంలో జరిగాయి**

**విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం కృషి చేస్తున్న మంత్రి లోకేష్ కు ధన్యవాదాలు**

**మార్కులు ముఖ్యం కాదు-విలువలు ముఖ్యం**

**చెడు వ్యసనాలు, జల్సాలకు బానిసలై, యువత భవిష్యత్ నాశనం చేసుకోవద్దు**





**నక్కపల్లి (పబ్లిక్ వ్యూ) డిసెంబర్ 5** పాయకరావుపేట పట్టణంలోని సమయమంతుల రెడ్డి జెడ్‌పిహెచ్ స్కూల్‌లో నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో హెూం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మంత్రి అనిత ఫోటోలు దిగారు.
ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ పండగ వాతావరణంలో జరిగాయని తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్
కోసం ప్రత్యేకంగా కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. తల్లిదండ్రులు చదివిన ప్రభుత్వ పాఠశాలల్లోనే వారి పిల్లలు చదవడం ఎంతో అదృష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడటంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. శనివారం 'నో బ్యాగ్ డే'ను టీచర్లు తప్పక అమలు చేయాలని సూచించారు. పిల్లలు శనివారం ఉల్లాసంగా గడపాలని, విద్య కేవలం మార్కుల వరకే పరిమితం కాకుండా విలువలు ముఖ్యమని పేర్కొన్నారు.
మంచి వాతావరణంలోనే విద్య ఫలదీకరణం అవుతుందని, ప్రతి వ్యక్తికి చదువు, సంస్కారం అవసరమని అన్నారు. ఆడ%-%మగ పిల్లలను తల్లిదండ్రులు సమానంగా పెంచాలని, మగపిల్లల నడవడికపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. చెడు అలవాట్లు, జల్సాలకు బానిసైతే భవిష్యత్ నాశనం అవుతుందని హెచ్చరించారు. నారా లోకేష్ గురించి మాట్లాడుతూ "ఒక సీఎం మనవడు, ఒక సీఎం కొడుకు అయినప్పటికీ లోకేష్ గారిలో చిన్నపాటి గర్వం కూడా లేదు. ఎంతో కష్టపడి పని చేస్తున్నారు" అని అభినందించారు. చాగంటి గారి ఉపదేశాన్ని చెబుతూ తల్లిదండ్రులకు తెలియకుండా పిల్లలు చేయకూడని పనులపై దృష్టి పెట్టాలని తెలిపారు.
అదేవిధంగా నక్కపల్లి ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో హాకీ క్రీడాకారులు రాణిస్తున్నారని ప్రశంసించారు. తాను కూడా ఒక టీచర్ అని, తనకు ఆదర్శం చంద్రబాబు నాయుడు అని తెలిపారు. పాయకరావుపేట మెయిన్ రోడ్‌ను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అనేక కంపెనీలు రానున్నాయని చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పదో తరగతి చదువుతున్న ఆడ, మగ విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.
10వ తరగతి విద్యార్థుల ఫీజును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. చివరిగా విద్యార్థులు మంచి చదువుతో మహెూన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి అనిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన కూటమి నాయకులు, కార్య కర్తలు, ప్రభుత్వ అధికారులు, పాల్గొన్నారు.





## మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్న పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి





**చెడు వ్యసనాలు, జల్సాలకు బానిసులై, యువత భవిష్యత్ నాశనం చేసుకోవద్దు**

**నక్కపల్లి (పబ్లిక్ వ్యూ) డిసెంబర్ 5** నక్కపల్లి పట్టణంలోని జూనియర్ కళాశాలలో, జెడ్‌పిహెచ్ స్కూల్‌ల, బాలిక ఉన్నత పాఠశాల, రెసిడెన్షియల్ స్కూలు, కేజీబీవీ స్కూళ్లలో నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌లో పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్ పండగ వాతావరణంలో జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్స్
కోసం ప్రత్యేకంగా కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. తల్లిదండ్రులు చదివిన ప్రభుత్వ పాఠశాలల్లోనే వారి పిల్లలు చదవడం ఎంతో అదృష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడటంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. పిల్లలు ఉల్లాసంగా గడపాలని, విద్య కేవలం మార్కుల వరకే పరిమితం కాకుండా విలువలు ముఖ్యమని పేర్కొన్నారు.
మంచి వాతావరణంలోనే విద్య ఫలదీకరణం అవుతుందని, ప్రతి వ్యక్తికి చదువు, సంస్కారం అవసరమని అన్నారు. ఆడ%-%మగ పిల్లలను తల్లిదండ్రులు సమానంగా పెంచాలని, మగపిల్లల నడవడికపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. చెడు అలవాట్లు, జల్సాలకు బానిసైతే భవిష్యత్ నాశనం అవుతుందన్నారు. చాగంటి గారి ఉపదేశాన్ని చెబుతూ తల్లిదండ్రులకు తెలియకుండా పిల్లలు చేయకూడని పనులపై దృష్టి పెట్టాలని తెలిపారు.
అదేవిధంగా మీరు బాగా చదివి మంచి మార్కులతో పాస్ అయినట్లయితే నియోజకవర్గంలో అనేక కంపెనీలు రానున్నాయని ప్రతి ఒక్కరికి ఉద్యోగం వచ్చే విధంగా మన హెూమ్ మినిస్టర్ గారు కృషి చేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోసూరు శ్రీనివాసరావు, నక్కపల్లి మండల టిడిపి టౌన్ ప్రెసిడెంట్ అద్దూరీ లోవరాజు, అద్దూరు నాగభూషణం, కుప్పిశెట్టి వీరబాబు , పచ్చిపులుసు నాగేశ్వరరావు , నానాజీ, ఐ టీడీపీ మండల ఇన్చార్జ్ నల్లల నరేష్, బాబ్జి, పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

సర్పంచ్ దండియ్య




**గోపాలపురం, (పబ్లిక్ వ్యూ) డిసెంబర్ 5** క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులకు ఎంతో అవసరమని వేళ్ళ చింతల గూడెం గ్రామ సర్పంచ్ గోళ్ళ దం డియ్య అన్నారు. మండలంలోని పెద్దాపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకి పోసియ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి సర్పంచ్, ఎంపీటీసీ లాజరు, మండల విద్యాశాఖ అధికారులు జి శ్రీనివాసరావు, ఏ ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందరరేగా అతిథులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యను అభివ ృద్ధి చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. విద్యార్థులకు కావలసిన ఏక రూపు దుస్తులు, పాఠ్య నోటు పుస్తకాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివ ృద్ధికి క ృషి చేయాలి అన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి సమావేశం లో పాల్గొని మాట్లాడటం వల్ల ఎంతో మేలు చేకూరుతుందన్నారు. తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తును ద ృష్టిలో ఉంచుకొని వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ ప్రముఖులు కొర్ల పాటి అన్నవరం పాఠశాలలో జరిగిన సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు, గ్రామస్తులకు సుమారు 200 మందికి భోజన వసతులను ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా హెచ్ఎం పోసియ్య క ృతజ్ఞతలు తెలిపారు.అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమిక ఉన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిటిఎం 3.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# గాడితప్పిన గోడిలంక పీహెచ్‌సీ..!

* స్థానిక ఉద్యోగుల పెత్తనంతో ఇబ్బందులు పాలు..?
* పనిచేయరు.. చేసేవాళ్లను చేయనీయరన్న చందంగా రాజకీయాలు..
* పడకేస్తున్న ప్రజారోగ్యం..




**అల్లవరం పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5::** ఒకప్పుడు సమర్ధవంతమైన వైద్యసేవలలో కళకళలాడే గోడిలంక పీహెచ్‌సీ పూర్తిగా గాడితప్పింది.. అంకిత భావంతో పనిచేద్దామని అనుకుంటున్నవారికి స్థానికత పేరుతో పెత్తనం చేస్తున్న కొంతమంది తప్పుడు ఫిర్యాదులతో మొత్తం అభాసుపాలవుతోంది... ఈనేపథ్యంలోనే ఇటీవలే ఈ పీహెచ్‌సీకు కొత్తగా వచ్చిన వైద్యుడిపై కొంత మంది రెచ్చగొట్టి తప్పుడు ఫిర్యాదు చేయడంతో ఈ పీహెచ్‌సీ మరింత రచ్చకెక్కింది.. విచిత్రం ఏంటంటే ఉన్నతాధికారులు పీహెచ్‌సీలో అసలు సమస్య ఎక్కడుందో నిగ్గు తేల్చి అసలు లిటికెంట్లపై చర్యలు తీసుకోవాల్సింది పోయి కష్టపడి పనిచేస్తున్నవారినే లక్ష్యంగా పెట్టుకోవడంపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

అసలు సమస్య ఎక్కడంటే...

గోడిలంక పీహెచ్‌సీకు ఇటీవలే కొత్తగా అదనపు వైద్యాధికారిని నియమించింది.. కొంత మంది స్థానిక ఉద్యోగులు ఆడిందే ఆటగా సాగిన క్రమంలో ఆ వైద్యాధికారి ప్రతీ విషయంలోనూ ప్రశ్నించడం, కాలం చెల్లిన మందులు ఇంకా వారి వద్దనే ఉంచడం, రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడంపై ప్రశ్నించిన క్రమంలో కక్షకట్టి తమను వేధిస్తున్నాడంటూ కొందరిని రెచ్చగొట్టి అతనిపై తప్పుడు ఫిర్యాదులు చేయించినట్లు తెలుస్తోంది.. ఇటీవలే ఆసుపత్రిని పరిశీలించిన సీపీఎం, వీసీకే పార్టీ నేతలకు ఇదే అవగతం అయినట్లు సమాచారం. ఈక్రమంలోనే వారిపైనా చిందులేసిన స్థానికుడైన ఓ ఉద్యోగి ఈ తంతుపై కథనాలు రాసిన పత్రికా విలేఖరులను కూడా ధూషిస్తూ వ్యాఖ్యలు చేయడం కనిపించింది.. మొత్తం మీద గోడిలంక పీహెచ్‌సీలో రాజకీయం రచ్చకెక్కుతోన్న పరిస్థితిలో అసలు లక్ష్యమైన ప్రజా ఆరోగ్య సేవలు నీరుగారుస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి..

కాయకల్పలో దిగువకు పడిపోయిన గోడిలంక పీహెచ్‌సీ స్కోరు..

ఇటీవలే కాయకల్ప ప్రోగ్రాంలో భాగంగా గోడిలంక పీహెచ్‌సీని డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజ్ మెంట్ ఆఫీసర్ టీకే శ్రీనివాస్ పరిశీలించారు. కాయకల్ప ప్రోగ్రాంలో భాగంగా ఉండాల్సిన పరిస్థితులకు అనుగుణంగా ఒక్కటంటే ఒక్క విభాగాల్లో లేకపోవడంతో మొత్తం దిగువ స్థాయికి పడిపోయినట్లు తెలిసింది. ఆసుపత్రి అపరిశుభ్ర వాతావరణంలో ఉండగా బయో మెడికల్ వేస్తేజ్ నిర్వహణ అధ్వాన్నంగా ఉందని తేలింది.. ఆసుపత్రిలోపల ఇనెఫెక్షన్ కంట్రోల్ స్టాండర్డ్స్ మరీ దారణంగా ఉన్నట్లు తెలుస్తోంది.. ఆసుపత్రి ప్రాంగణంలో హెర్బల్ గార్డెన్ ఉండాల్సి ఉండగా పిచ్చిమొక్కలుతో నిండిపోయింది.. ఇలా ఆసుపత్రి నిర్వహణ అత్యంత అధ్వన్నంగా మారడంతో చెక్ లిస్ట్ మొత్తం అన్ని విభాగాల్లోనూ ఆసుపత్రి స్కోర్ జీరో స్థాయికి పడిపోయి ప్రోత్సహకంగా రావాల్సిన రూ.లక్ష దూరమయ్యింది.. పక్కనే ఉన్న బెండమూర్లంక పీహెచ్‌సీ ఇదే ప్రోగ్రాంలో మంచి స్కోరును సాధించడం కనిపించింది.. దీనిపై డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజ్ మెంట్ ఆఫీసర్ టీకే శ్రీనివాస్ కాయకల్పలో గోడిలంక పీహెచ్‌సీ స్కోర్ పడిపోయి ప్రోత్సహకం దూరమైనట్లు తెలిపారు. ఇలా మొత్తం మీద గోడిలంక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పనితీరు ఇలా మారడంతో స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.. ఉన్నతాధికారులు ఇప్పటికైనా దీనిపై ద ృష్టిపెట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు..

## కాకినాడలో మెగా పిటీఎం -3.0ం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదం: కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ/కాకినాడ రూరల్,పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పిటీఎం - 3.0 సమావేశాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహద పడుతున్నాయని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.శుక్రవారం ఆయన ఇంద్రపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల, కాకినాడ పట్టణంలోని శ్రీనగర్ బాలికల మున్సిపల్ పాఠశాలలో జరుగుతున్నతల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశాలకు అకస్మాత్తుగా హాజరై నిర్వహణను పరిశీలించారు.పాఠశాల వసతులు,విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల మధ్య జరిగిన చర్చలపై ప్రధానోపాధ్యాయుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పరిశుభ్రతను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాటించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, విద్యారంగాన్ని బలోపేతం చేయడం, విద్యార్థులకు నాణ్యమైన సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా వరుసగా మూడోసారి మెగా పిటీఎం నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లి దండ్రులు - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం,ఆరోగ్యం,అభిరుచులు, అలవాట్లు వంటి అంశాలను సమగ్రంగా అర్థం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాయని చెప్పారు.కొంతమంది విద్యార్థులు చెడు సహవాసాలు, మత్తు పదార్థాలకు ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకుంటున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,ప్రణాళికతో చదువుకోవాలని,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమం లో ఇంద్రపాలెం జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.ఐజాక్,శ్రీనగర్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యలక్ష్మి, పెరెంట్స్ కమిటీ ఛైర్మన్ ఎ. గోవిందరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.మెగా పిటీఎం 3.0పై తల్లిదండ్రులు, విద్యార్థుల స్పందనలు.1.“పిల్లల పట్ల తల్లిదండ్రులు %-%ఉపాధ్యాయుల్లో బాధ్యత పెరిగింది”జి. విజయరావు,దుమ్ములపేట7వ తరగతి చదువుతున్న తన కుమార్తె గురించి ఇప్పటివరకు పాఠశాల వివరాలు తెలుసుకోలేకపోయానని,కానీ మెగా పిటీఎం సమావేశాల ద్వారా పిల్లల చదువు,ప్రవర్తన,పాఠశాల వసతులు అర్థమవుతున్నాయని తెలిపారు. ఈ సమావేశాలు ప్రతి సంవత్సరం జరగాలని సూచించారు.2. “ప్రణాళిక ప్రకారం చదవడం అలవడింది”తలారి సాయి వెంకటరత్న,10వ తరగతిమెగా పిటీఎం సమావేశాల అనంతరం లక్ష్యంతో, ప్రణాళికతో చదువుకోవడం అలవడడంతో ధైర్యం పెరిగిందని, ఉపాధ్యాయులు తమ మానసిక స్థితిని దృష్టిలో పెట్టుకుని బోధిస్తున్నారని తెలిపారు. తనతోపాటు స్నేహితుల్లో కూడా మంచి మార్పు వచ్చిందన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం!



**కాకినాడ రూరల్ పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:**
ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం విస్తృత స్పందనను పొందుతోంది అని ఆయన కార్యాలయం ఇన్‌ఛార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన 33వ వారపు ప్రజాదర్బార్‌కు ప్రజలు భారీగా హాజరై రీయింబర్స్‌మెంట్, పింఛన్లు, తల్లికి వందనం, రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు.వచ్చిన అర్జీలను కార్యాలయ సిబ్బంది వెంటనే స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించగా, వాటి పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించినట్లు లక్ష్మణ మూర్తి తెలిపారు. మొత్తం 20 అర్జీలు అందగా, అందులో 7 అర్జీలపై వెంటనే అధికారులు స్పందించేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.కాకినాడ జిల్లా సమస్యలను రాజ్యసభలో ప్రస్తావిస్తూ, ప్రజల తరఫున పోరాడుతున్నందుకు సానా సతీష్ బాబుకు జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యూటన్ ఆనంద్, జున్నూరు బాబ్జి, హరి, కొండబాబు, కామెడీ దశరథ్, డిఆర్డిసి సభ్యులు ముత్యాల అనిల్, ఐటిడిపి పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి.

* మండల ప్రత్యేక అధికారిణి ప్రత్యూష



**ఆలమూరు,పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5::** విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, మానసిక ఒత్తిడిని జయించాలని మండల ప్రత్యేక అధికారిణి ప్రత్యూష అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని 18 గ్రామాల్లోని పాఠశాలల నందు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం 3.0 నిర్వహించారు. ముఖ్యంగా కొత్తూరు సెంటర్ లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యాథిదిగా మండల ప్రత్యేక అధికారిణి ప్రత్యూష పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధంగా కావాలన్నారు. తగినంత నిద్రపోయి మంచి ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్తే ప్రగతి సాధిస్తారని అన్నారు. విద్య పైనే దృష్టి కేంద్రీకరించాలని కోరారు. త్వరలోనే వార్షిక పరీక్షలు ఉన్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ మానసిక ఒత్తిడికి లోను కావద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఏ రాజు, ఎన్ లావణ్య కూమార్ రాజా,ఈదల సత్తిబాబు, వంటిపల్లి పాపారావు,చల్లా బాబి,సలాది నాగేశ్వరరావు, వంటిపల్లి సతీష్,తాడి శ్రీనివాసరెడ్డి(బట్టి శ్రీను),గోడవర్తి బాబి,నామాల సూరిబాబు, మేడపాటి, రామారెడ్డి, సంగిత సుభాష్, కొత్తపల్లి నగేష్,కేతా రాంబాబు,కాలా జయరాజ్,కాలా ప్రసాద్, ఎంఈవో లు బి అప్పాజీ 1, ఎన్ రాజు 2 , విద్యాకమిటీ ఛైర్మన్ లు,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విలేఖరిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి..



డీఎం అండ్ హెచ్‌వో కు ఫిర్యాదు చేసిన అల్లవరం ప్రెస్‌క్లబ్ సభ్యులు.

**అల్లవరం, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:** అల్లవరం మండలం గోడిలంక పీహెచ్‌సీ నిర్వహణకు సంబందించి కాయకల్ప ప్రోగ్రాంలో అట్టడుగు స్థాయికి పడిపోయిందని దిశ పత్రికలో వచ్చిన కథనానంపై ఆ పీహెచ్‌సీలో సూపర్ వైజర్‌గా పనిచేస్తున్న సాపే సత్యనారాయణ అనే వ్యక్తి ఆ పత్రిక విలేఖరిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై డీఎం అండ్ హెచ్‌వో సీహెచ్ దుర్గారావు దొరకు విలేఖరులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. దీనిపై సంబందిత విలేఖరితోపాటు అల్లవరం మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని డీఎం అండ్ హెచ్‌వో ను కోరారు. గోడిలంక పీహెచ్‌సీలో ఇటీవల నిర్వహించిన కాయకల్ప ప్రోగ్రాంలో స్కోరు పడిపోయి అట్టడుగుస్థాయికి పడిపోయిందని దిశ పత్రికలో వచ్చిన కథనంతోపాటు ఇదే పీహెచ్‌సీలో కొత్తగా వచ్చిన వైద్యునిపై ఎప్పటినుంచో పాతుకుపోయిన కొంత మంది సిబ్బంది తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారన్న విషయంపై ప్రజాసంఘాల నేతలు నిజనిర్ధారణ వెళ్లిన క్రమంలో సూపర్ వైజర్ సత్యనారాయణ వార్త రాసిన విలేఖరిని ఎదవ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు.. దీనిపై సీపీఎం నాయకుడు కారెం వెంకటేశ్వరరావు, వీసీకే పార్టీ నాయకుడు శెట్టిబత్తుల తులసీరావు తీవ్ర అభ్యంతరం చెప్పి వారిస్తున్నప్పటికీ సదరు ఉద్యోగి తన బాధ్యత మరచి తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. ఈ ఘటనకు సంబందించిన వీడియోను డీఎం అండ్ హెచ్‌వో కు సమర్పించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు సూపర్ వైజర్ సత్యనారాయణ కొత్తగా వచ్చిన డాక్టర్‌ను, కొంత మంది ఏఎన్ఎం లను కూడా వేధిస్తున్నట్లు కొంత మంది తమ వద్ద వాపోతున్నారని దీనిపై కూడా విచారణ చేపట్టాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఏపీఎంఫ్ జిల్లా అధ్యక్షుడు కె.సుధీర్, అల్లవరం ప్రెస్ క్లబ్ సభ్యులు గంటా అరుణ్‌బాబు, కట్టా మురళి, దంగేటి శ్రీనివాస్, ఎం. త్రీమూర్తులు, కె.రాజేంద్ర తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి : ఏఐటీయూసీ



**కాకినాడ/గొల్లప్రోలు, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:** ఇంజనీర్స్, బిల్డర్స్ చెల్లిస్తున్న లేబర్ సెస్ నిధులను భవననిర్మాణ కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని, పని ప్రదేశాల్లో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మిక కుటుంబా లకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని ఏపీ బిల్డింగ్ %ఽ% కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు కాకినాడ జిల్లాలో డిసెంబర్ 12న జరగనున్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సదస్సుకు సంబంధించి గొల్లప్రోలులో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, లేబర్ సెస్ నిధులు కోట్లు ఉన్నప్పటికీ కార్మికులకు పథకాలు అమలులో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్మికుల హక్కులపై అవగాహన పెంచేందుకు సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో అనిశెట్టి నూకరాజు, నమ్మి బాలకృష్ణ, గంగబాబు, రత్నాజీ, వరప్రసాద్, వీరబాబు, సత్తిబాబు, శీను, నూకరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ మీట్ -విద్యార్థుల వ్యక్తిత్వ వికాసమే లక్ష్యం



**రామచంద్రపురం,పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5::** విద్యార్థులు చదువుతో పాటు విలువలను అలవర్చుకోవాలని, దురలవాట్లకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురంలోని శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయోన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల హైస్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్‌లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
ఆర్డీవో అఖిల మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని చెప్పారు.వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఆధునిక యుగంలో సోషల్ మీడియా, చెడు సహవాసం వల్ల విద్యార్థులు తప్పుదోవ పట్టే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మొదటిసారిగా భారీ స్థాయి పిటిఎం సమావేశాలు నిర్వహించడం విద్యా వ్యవస్థలో కీలకమైన సంస్కరణ అని అన్నారు.జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో పలు మార్పులు తీసుకువచ్చినట్లు చెప్పారు. ఎస్‌కేపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనల మేరకు విద్యార్థుల ప్రవర్తనపై పర్యవేక్షణను కట్టుదిట్టం చేశామని అన్నారు.ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్,మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ మీట్ ద్వారా పాఠశాల - తల్లిదండ్రుల సమన్వయం పెరిగి విద్యార్థుల ఫలితాలు మెరుగుపడతా యని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టి. వీర్రాఘవరెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ,పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సు




**కాకినాడ, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అమిగోస్ ఐఏఎస్ అకాడమీ ఫ్యాకల్టీ సభ్యులచే సివిల్ సర్వీసెస్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్ర మానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలని, సివిల్ సర్వీసుల్లోనైనా, ఉద్యమిగా అయినా స్థిరపడేందుకు కట్టుబాటుతో పనిచేయాలని సూచించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు, అమిగోస్ ఐఏఎస్ అకాడమీ ఫ్యాకల్టీ ప్రొఫెసర్ సిహెచ్. గణేష్ విద్యార్థుల లక్ష్య సాధనలో సమయపాలన కీలకమని పేర్కొన్నారు. సివిల్ సర్వీసుల్లోని సర్వీసులు, సిలబస్, చదవాల్సిన పుస్తకాల ప్రాధాన్యతతో పాటు జనరల్ స్టడీస్, కోర్ సబ్జెక్టులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అభివ్యక్తి నైపుణ్యాలను పెంపొందించు కోవడం అవసరమని సూచించారు.అకాడమీ సీనియర్ మేనేజర్ వై.భాస్కరరావు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ప్రతిరోజూ పత్రికలు, అకాడమీ మెటీరియల్ చదవాలని సూచించారు. అమిగోస్ అకాడమీ నిర్వహిస్తున్న కోర్సుల వివరాలుతెలియజేశారు.సదస్సును నిర్వహించినందుకు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణరెడ్డి ఎన్ఎస్ఎస్ బృందాన్ని అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, అశ్విని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సివిల్ సర్వీసులకు ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొన్నారు.

## కాజులూరు మండలంలో ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్

**కాజులూరు, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:** కాజులూరు మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్‌లు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భవితా కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమానికి మండల తహసీల్దార్ జి.ఆర్. ఠాగూర్, ఎంపీడీవో జే రాంబాబు,ఏఓ పద్మ, ఈవోపీఆర్డీ ,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మండల విద్యాశాఖా ధికారి-2 జాన్‌అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ -2 జాన్ మాట్లాడు తూ భవితా సిబ్బంది సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మండల పరిషత్ పద్మ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు ముందుగానే అవసరమైన సదుపాయాలు కల్పించి, వారిని ప్రోత్సహించడం సమాజం బాధ్యత అని పేర్కొన్నారు. తహసీల్దార్ ఠాగూర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు, మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు ఇలాంటి పిల్లలకు అండగా నిలవాలని తెలిపారు. కార్యక్రమంలో ఐ ఈఆర్ టి లు జయప్రకాశ్, శివ ఒంపోలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అంతే కాకుండా మండల పరిధిలోని ఒంటి తాడి, శీలలంక, కాజులూరు, పెనుమల్ల, గొల్లపాలెం, శలపాక గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఈఓలు , జాన్, హెచ్ఎంలు, సర్పంచులు, కూటమి నేతల ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ డే సమావేశాలు నిర్వహించారు. గొల్లపాలెం హై స్కూల్‌లో హెచ్ఎం సుశీల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సలపాక సర్పంచ్ పోతుల గనిరాజు, శీలలంక సర్పంచ్ నెల్లి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్‌లు జరిగాయి.ప్రైవేట్ పాఠశాలలైన కాజులూరు, గొల్లపాలెం కాకతీయ, నవోదయ, విద్యార్థినికేతన్, వినాయక పాఠశాలలో కూడా పేరెంట్స్ డే కార్యక్రమాలు నిర్వహించారు. కాజులూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్క శ్రీను విద్యార్థులకు స్టేషనరీ సామగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమాల్లో పీఈటీ సునీల్ కుమార్, అంగర కృష్ణ, నక్క శ్రీను, అత్తిలి వెంకటరమణ, తాడి రామారెడ్డి, వనమాడి శీను, దాసరి బాబులు, కోక హరి, మాతా నాగరాజు, అంగర శీను, నల్లం నాగేశ్వరరావు, బుర్రె సంజయ్ కుమార్, బుర్రె శివ, పలివెల రాజు తదితరులు పాల్గొన్నారు.



# శృంగవరపుకోట ప్రభుత్వ పాఠశాలలో ప్రేరణాత్మక కార్యక్రమం

**శృంగవరపుకోట, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:** : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఆత్మీయంగా, ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ ప్రసంగిస్తూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి నైతిక విలువలు ఎంత ముఖ్యమో స్పష్టంగా వివరించారు. తాజాగా గౌరవ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్, విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు రాసిన పుస్తకాన్ని ముద్రింపజేసి అందజేయడం అభినందనీయమని రామకృష్ణ ప్రశంసించారు. పుస్తకంలోని విలువలు పిల్లల్లో సత్ప్రవర్తన, సంస్కారం, క్రమశిక్షణ అభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తాయని తెలిపారు.

తన కుటుంబానికి ఈ పాఠశాలపైన ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, తండ్రితో పాటు సోదరులు రామ్మోహన్, రమేష్ కూడా ఇదే పాఠశాలలో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్నామని అన్నారు. తమ కుటుంబం తరపున ప్రతి సంవత్సరం పాఠశాలలో మొదటి ర్యాంకు సాధించే విద్యార్థికి రూ. 5 వేల నగదు ప్రోత్సాహకం అందించేందుకు ఒప్పందమైందని తెలిపారు. ఇది తమ తండ్రి బొబ్బిలి అప్పారావు పేరున అందజేయబడుతుందని చెప్పారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వరరావు మాట్లాడుతూ, ఇలాంటి ప్రోత్సాహకాలు విద్యార్థుల్లో పోటీ భావాన్ని




పెంపొందించడమే కాకుండా, మంచి ఫలితాల సాధనకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త దొడ్డి సూర్యారావు, టిడిపి నియోజకవర్గ ప్రతినిధి చక్కా కిరణ్ తదితరులు రామకృష్ణ కుటుంబ సభ్యులను ఘనంగా అభినందించారు. సభాభవనం కరతాళ ధ్వనులతో మార్మోగింది.

# 87వ వార్డ్ లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

* ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం



**కూర్మాన పాలెం: పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:**
గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి వడ్లపూడి, కణితి, దుగ్గపువానిపాలెం, ఈర్లవానిపాలెం, అప్పికొండలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ మిట్టింగ్ ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొని విద్యార్థులతో పాటు తరగతి గదిలో కాసేపు కూర్చొని వారితో ముచ్చటించారు. ఉపాధ్యాయులు డిజిటల్ పాఠాలను ఏ విధంగా బోధిస్తున్నారనే విషయాన్ని దగ్గరుండి తెలుసుకున్నారు. ఆ తర్వాత విద్యార్థులతో కూర్చుని ముచ్చటించి. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కోసం చెర్చించి వివరించారు. విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఏర్పాటు చేసిన అల్పాహార విందులో విద్యార్థులు మరియు తల్లిదండ్రుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రాజన్ రాజు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, ఆనంద్ కుమార్,పొలారావు,కడుపుట్ల శ్రీను,చొప్పా నూకరాజు,జాన్ రమేష్,ఏటిఎన్ మూర్తి, , కళ్యాణ్ చక్రవర్తి,దాలయ్య,సురేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శృంగవరపుకోట ప్రభుత్వ పాఠశాలలో ప్రేరణాత్మక కార్యక్రమం



**శృంగవరపుకోట, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5::** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఆత్మీయంగా, ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ ప్రసంగిస్తూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి నైతిక విలువలు ఎంత ముఖ్యమో స్పష్టంగా వివరించారు. తాజాగా గౌరవ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్, విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు రాసిన పుస్తకాన్ని ముద్రింపజేసి అందజేయడం అభినందనీయమని రామకృష్ణ ప్రశంసించారు. పుస్తకంలోని విలువలు పిల్లల్లో సత్ప్రవర్తన, సంస్కారం, క్రమశిక్షణ అభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తాయని తెలిపారు.
తన కుటుంబానికి ఈ పాఠశాలపైన ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, తండ్రితో పాటు సోదరులు రామ్మోహన్, రమేష్ కూడా ఇదే పాఠశాలలో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్నామని అన్నారు. తమ కుటుంబం తరపున ప్రతి సంవత్సరం పాఠశాలలో మొదటి ర్యాంకు సాధించే విద్యార్థికి రూ. 5 వేల నగదు ప్రోత్సాహకం అందించేందుకు ఒప్పందమైందని తెలిపారు. ఇది తమ తండ్రి బొబ్బిలి అప్పారావు పేరున అందజేయబడుతుందని చెప్పారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వరరావు మాట్లాడుతూ, ఇలాంటి ప్రోత్సాహకాలు విద్యార్థుల్లో పోటీ భావాన్ని పెంపొందించడమే కాకుండా, మంచి ఫలితాల సాధనకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త దొడ్డి సూర్యారావు, టిడిపి నియోజకవర్గ ప్రతినిధి చక్కా కిరణ్ తదితరులు రామకృష్ణ కుటుంబ సభ్యులను ఘనంగా అభినందించారు. సభాభవనం కరతాళ ధ్వనులతో మార్మోగింది.

# చింతపల్లి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం

* ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి.




**చింతపల్లి పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:-**చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ బి1,2 ఆధ్వర్యంలో ఈనెల 5వ తారీఖు నుండి 11 వ తారీకు వరకు చిలకలమామిడి, మరియు చింతపల్లి దత్తత గ్రామాలలో ప్రత్యేక సేవా శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్
ఎం విజయ భారతి తెలిపారు. శుక్రవారం మొదటి రోజు ప్రత్యేక సేవా శిబిరాన్ని ప్రారంభించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రత్యేక కార్యక్రమాలు గురించి శిక్షణ తరగతలు నిర్వహించడం జరిగింది. 7 రోజులు వివిధ కార్యక్రమాలు దత్తత గ్రామంలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు జగదీష్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి యువతి యువకులు తమ వంతు కృషి చేసి విద్యార్థులు దత్తత గ్రామంలో పలు కార్యక్రమాలు చేపట్టడం ఆనందదాయకమని తెలిపి వారికి తమ వంతు తోడుగా ఉంటామని యువత పెడదారికి ఎక్కువగా మక్కువ చూపుతున్నారని వాటినుండి దూరంగా ఉండి సమాజా శ్రేయస్సుకు పాటుపడాలని మంచి మార్గం అలవర్చుకోవాలని తెలిపారు.కళాశాల ఆంగ్ల అధ్యాపకులు శ్రీనివాసు రాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసించడంతోపాటు సామాజిక సేవ దృక్పథం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గ్రామ పెద్దలు అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఈశ్వర్ మరియు పి యు వి సతీష్ ఎన్ఎస్ఎస్ వాలంటీలు పాల్గొన్నారు.

# అక్కయ్య పాలెం జి.వి.ఎమ్.సి హై స్కూల్‌లో

తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం




**విశాఖ దక్షిణం, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5::**అక్కయ్య పాలెం ఎన్జీవో కాలనీ లోని జివిఎంసీ హై స్కూల్‌లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం సందడిగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాకలెక్టర్ మున్ హరేందిర ప్రసాద్, స్థానిక శాసన సభ్య లు విష్ణు కుమార్ రాజు, జిల్లా విద్యాశాఖ అధి కారి ప్రేమ్ కుమార్, కార్పొరేటర్ డా. శ్రావణి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. కలెక్టర్ మరియు ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడి స్కూల్‌లో జరుగుతున్న విద్యా కార్య క్రమాలు, విద్యార్థుల అభ్యున్నతి, బోధన ప్రమాణాలపై వివరాలు తెలుసుకున్నారు.

విద్యార్థుల అభ్యాస స్థితి, ఫౌండేషన్ లెర్నింగ్ పురోగతి, వ్యక్తిగత పనితీరును అంచనా వేసే అసెస్మెంట్ కార్డులను కలెక్టర్ స్వయంగా పరిశీ లించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుంచి సూచనలు సేకరించి తగు మార్పులు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. సమావే శానికి హాజరైన తల్లిదండ్రులు స్కూల్ అభివృద్ధి, బోధన ప్రమాణాలు, విద్యార్థుల వ్యక్తిగత శ్రద్ధపై సంతృప్తి వ్యక్తం చేశారు.

వీటిలో మరింత ఆకర్షణీయంగా, చిన్నగా, పెద్దగా లేదా పత్రికా శైలిని మార్చి కావాలంటే చెప్పండి!

# 90వ వార్డులో పాఠశాలలో మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్



**విశాఖ పశ్చిమ, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:** : జీవీఎంసీ 90వ వార్డ్ పరిధి లక్ష్మీనగర్, ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 'మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ 3.0' ను శుక్రవారం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ పాల్గొని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాల ప్రాధాన్యతను ప్రత్యేకంగా వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రమణ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్న పిటీఎం 3.0 సమావేశాలు విద్యారంగంలో సమూల మార్పులకు నాంది వేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసన ప్రగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ ల దూరదృష్టి మరియు కార్యదక్షతతో రాష్ట్ర విద్యా వ్యవస్థలో వినూత్న కార్యక్రమాలు అమల్లోకి వస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభ్యసన దిక్సూచి విధానం విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను మెరుగుపరచేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు. సమావేశంలో స్కూల్ హెడ్‌మాస్టర్ కుమార్, స్కూల్ చైర్మన్ పోలిశెట్టి ఆనంద్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిల్లల మాణిక్యం, మహిళా అధ్యక్షురాలు కరిమిజ్జి జ్యోతి, ఉపాధ్యక్షురాలు వెంకటలక్ష్మి, పోతల సతీష్, మడ్డి శ్రీను, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పాల్గొన్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు, అభ్యసన తీరు, మెరుగైన ఫలితాల సాధన వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలకు తన పూర్తి సహకారం అందిస్తానని కార్పొరేటర్ బొమ్మిడి రమణ హామీ ఇచ్చారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిన నేపథ్యంలో స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్య లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం

**విశాఖ టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు**

**విశాఖ పశ్చిమ, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:** విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సమూల సంస్కరణలు చేపడుతూ పటిష్టమైన విద్యా వ్యవస్థను నిర్మించేందుకు కృషి చేస్తోందని, విశాఖ టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖపట్నం కార్పొరేషన్ పరిధిలోని 92వ వార్డు పద్మనాభనగర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సోములు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న విద్యా మార్పులు భవిష్యత్తు తరాలకు బంగారు భవిష్యత్తు నిర్మించే దిశగా ఉన్నవి. ప్రస్తుత పాలనలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడానికి చేపడుతున్న చర్యలను ఆయన విశదీకరించారు.

**తల్లే మొదటి గురువు.. చందు సుబ్బారావు..**

కార్యక్రమానికి హాజరైన గోపాలపట్నం కళా సేవా పీఠం గౌరవాధ్యక్షులు చందు సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో తల్లే తొలి గురువు. పిల్లల ప్రవర్తనను, వారి అభిరుచులను దగ్గరగా గమనించడం ద్వారా వారికి మంచి భవిష్యత్తు అందించగలిగేది తల్లిదండ్రులే" అని అన్నారు.

**పేరెంట్స్ – టీచర్స్ సమావేశాలు అభినందనీయ చర్య..**

కళా సేవా పీఠం మాజీ అధ్యక్షులు గోరకల రామదాసు మాట్లాడుతూ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఒకే వేదికపైకి తీసుకురావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్ కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. పిల్లల చదువులో ఎదురయ్యే లోపాలను సరిదిద్దుకొని సమర్థవంతమైన ఆలోచనతో విద్యా వ్యవస్థను



ముందుకు తీసుకు వెళ్లేందుకు ఈ సమావేశాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని ఆయన అన్నారు.

**నాలుగు దశాబ్దాల సేవను గుర్తుచేసిన సంఘం..**

యువజన సేవా సంఘం ఉపాధ్యక్షులు వల్లూరి జగదీష్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పద్మనాభనగర్ గ్రామాభ్యుదయ యువజన సేవా సంఘం గత 40 ఏళ్లుగా పాఠశాల అభివృద్ధి మరియు విద్యా ప్రగతి కోసం నిరంతరం కృషి చేస్తోంది. అంటూ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు.

**పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు..**

కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కృష్ణవేణి, హెచ్ఎం ఉమారాణి, ఉపాధ్యాయుడు పేరినాయుడు, వైస్ చైర్మన్ జ్యోతి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు పద్మనాభనగర్ గ్రామాభ్యుదయ యువజన సేవా సంఘం సౌజన్యంతో బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పాల్గొన్న అంతటికి ఏర్పాటు చేసిన భోజనాన్ని విందు చేశారు.

# మా ఊరి నీటి కష్టాలు గట్టుక్కాయ్..

**సర్పంచ్ చొరవతో జల్జీవన్ మిషన్ బోరు నిర్మాణం.**

**గుక్కెడు నీటి కోసం వందల మీటర్ల నరకయాతన చూసి చలించిన సర్పంచ్.**

**ప్రభుత్వ పెద్దలతో మరియు అధికారులతో చర్చించి మంచినీటి బోర్ మంజూరు చేపించారు.**

**హుకుంపేట పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం బి. తాడిపుట్టు పంచాయతీ పరిధిలో యు.నిమ్మలపాడు గ్రామంలో జలజీవన్ మిషన్ లో భాగంగా మంచినీటి సరఫరా పథకాని ఈరోజు లాంచనంగా ప్రారంభించారు బోరు పనులను స్థానిక సర్పంచ్ సోమలి సత్యవతి వైస్ సర్పంచ్ సిదరి శోభన్ బాబు ఎంపిటిసి కిలగడ్డ సింహాచలం రైతు అధ్యక్షులు మాతే అప్పలకొండ టిడిపి యూనిట్ ఇన్చార్జి సోమేలి లక్ష్మయ్య చేతులు మీదుగా ప్రారంభించారు ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ ద్వారా 5.50 లక్షల వ్యయంతో గ్రామానికి శాశ్వత మంచి సౌకర్యం కల్పించేందుకు నిధులు మంజూరు అయినట్లుతెలిపారు గతంలో తాగునీటి సౌకర్యం లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు

గుక్కెటి మంచినీళ్లు కొరకు దాదాపు 30 మీటర్ల నడక ప్రయాణం చేసేవారని దాన్ని చూసి చలించిన సర్పంచ్ ప్రభుత్వ పెద్దలు మరియు అధికారులతో చర్చించి ప్రజల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రస్తుతం బోరు పనులను ప్రారంభించామని పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో మాజీ పెసా సర్పంచ్ సిదరి సింహాచలం,వార్డు సభ్యులు టిడిపి యూనిట్ ఇంచార్జ్ సోమేలి లక్ష్మయ్య. పీసా సెక్రెటరీ సోమలి వెంకన్న,సోమెలి రామన్న మాతే బొంజు బాబు,తూబురు లింగన్న, రేగం రాజబాబు,సోమేలి ధర్మారావు, సిదరి కోటి బాబు, సోవేరి శ్రీరాములు, గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు



# 56వ వార్డులో హై స్కూల్‌లో తల్లితండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

* విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం
* పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు



**విశాఖ పశ్చిమ, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5::** రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు శుక్రవారం జరుగుతున్న మెగా పేరెంట్స్ మీటింగ్స్ లో భాగంగా 56వ వార్డు ఆర్.పి. పేట జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో తల్లితండ్రుల%– %ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి గణబాబు మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత కీలకం. నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో, బాధ్యతతో పనిచేస్తోందని పేర్కొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పులు : గణబాబు..**

పాఠశాలల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు విస్తృతంగా కల్పించామని, సాంకేతికత ఆధారిత బోధన విధానాలను అమలు చేసి, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతను పెంచుతున్నామని, ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లు వంటి ప్రయోజనాలను ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అందిస్తోందని తెలిపారు. విద్యార్థుల పురోగతిపై ఉపాధ్యాయుల నుంచి వివరాలు తెలుసుకున్న గణబాబు, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిలషించారు.

**సైన్స్ ఎగ్జిబిషన్ సందర్శన విద్యార్థులు..**

పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను గణబాబు సవివరంగా వీక్షించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. సైన్స్ మోడల్స్, సాంకేతిక ప్రదర్శనలు పిల్లల్లో సృజనాత్మకతను పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం గణబాబు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొని వారితో ఆత్మీయంగా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించడం విశేషం. ఈ సమావేశంలో 56వ వార్డు కార్పొరేటర్ సరగడం రాజశేఖర్, మండల విద్యాశాఖ అధికారి డి. దివాకర్, హెచ్.ఎం. రాజ్యలక్ష్మి తో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని బలోపేతం చేయండి

* సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య




**రాజమహేంద్రవరం, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:**
గ్రామాల ,మండల జిల్లా స్థాయిల వరకు ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రజల తరఫున పోరాటాలు చేయాలని, పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా విస్తృత స్తాయి సమావేశం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జి ఈశ్వరయ్య మాట్లాడుతూ,

పార్టీ శతాబ్దిక పోరాట గాథలు, కార్మిక–రైతు ఉద్యమాల్లో చేసిన త్యాగాలను స్మరించుకునే విధంగా భారీ ఎత్తున ప్రజలను సమీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు, ప్రజాసంఘాలు, కార్మిక వర్గాలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఈశ్వరయ్య విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువత, రైతులు, విద్యారంగానికి చేసిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కావడం లేదన్నారు. పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణమన్నారు. బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించకపోవడం పేదలను మోసం చేస్తుందని అన్నారు.

2014లో చంద్రబాబు నాయుడు పేదలకు ఇళ్లు కట్టిస్తానని చెప్పి నిర్మించిన ఇళ్లను తాకట్టు పెట్టి వేల కోట్లు అప్పు తీసుకోవడం పూర్తయిన ఇళ్లు కూడా లబ్ధిదారులకు అందించలేని పరిస్థితి ఏర్పడిందని ఈశ్వరయ్య ఆరోపించారు. ఇప్పటికే కట్టిన టిడికో ఇళ్లు అయిన వెంటనే పేదలకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.స్మార్ట్ మీటర్లపై కూటమి ప్రభుత్వ వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఎన్నికల సమయంలో ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడిన నాయకులు అధికారంలోకి వచ్చాకే స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై రూ.12,000 కోట్లపై చిలుకు భారం మోపుతున్నారని అన్నారు. రోజుకు 14 గంటల పని వంటి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడానికి ప్రభుత్వం యత్నించడం బానిసత్వపు వైఖరి అని ఆయన మండిపడ్డారు. కార్మికులు దీర్ఘకాల పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను ఒక్కొక్కటిగా హరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ కార్మిక చట్టాల ఉల్లంఘనకుగానీ, కార్మికులకు ఎక్కువ గంటలు పనిచేయించే వ్యవస్థకుగానీ సిపిఐ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు.

పెట్టుబడుల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన లోకేష్ పై విమర్శలు గుప్పించారు. విదేశీ పర్యటనలు చేస్తూ పెట్టుబడులు వస్తున్నాయని ప్రచారం చేస్తున్నా, రాష్ట్రంలో ఒక్క పెద్ద పరిశ్రమ అయినా ప్రారంభమైందా? ఒక్క కొత్త ప్రాజెక్టు వచ్చిన నెల కొందా? అని ఈశ్వరయ్య ప్రశ్నించారు. సిపిఐ శతాబ్ది మహాసభ ఖమ్మం నుంచి రాష్ట్ర రాజకీయాలకు, ప్రజాసమస్యల పరిష్కారానికి నూతన దిశానిర్దేశం ఇవ్వనున్నదని గుజ్జల ఈశ్వరయ్య తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు, జిల్లా కార్యదర్శి రేఖ భాస్కరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వి కొండలరావు, పి లావణ్య, కె శ్రీనివాస, సప్ప రమణ, పి త్రిమూర్తులు, అల్లం వెంకటేశ్వరావు, నల్ల రామారావు పి డెమిడుబాబు, రెడ్డి రమణ ఎం ప్రసాద్, నాగరాజు, పంతం నాగేశ్వరావు, జట్ల పెద్దాయన సత్యనారాయణ , కొండావతి దుర్గమ్మ తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంతంలో విద్యాసంస్థలు నడపడం ఆదర్శ సంస్థల గొప్పతనం



**గోకవరం, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5::** ప్రతీ విద్యార్థి జ్ఞానతృష్ణతో ఉన్నప్పుడే భావిభారత విజ్ఞాన శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని మినర్వా విద్యాసంస్థల ఫౌండర్ డివిఎస్ రాజు అన్నారు .ఆదర్శ హైస్కూల్లో శుక్రవారం విద్యార్థులతో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ పి కనకరాజు, సెక్రటరీ నాగమణి ఆధ్వర్యంలో
ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు .
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మినర్వా ఫౌండర్ డివిఎస్ రాజు (రమేష్) పాల్గొన్నారు .విజ్ఞానంతో కూడిన శాస్త్రీయ పరిశోధ విధానాన్ని విజ్ఞానంతో ప్రదర్శించిన విద్యార్థులను ఆయన అభినందించారు.
ఈ సందర్భంగా డివిఎస్ రాజు మీడియాతో మాట్లాడుతూ
ఈ విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం చాలా శ్రమతో కూడినదని, దీనిని నిర్వహించిన ఉపాధ్యాయుల బృందాన్ని ఆయన కొనియాడారు .ప్రస్తుత విద్యావిధానం కార్పొరేట్
విదానంగా మారిపోయిందని కేవలం పట్టణాలకు మాత్రమే పరిమితమైనా
ఛైర్మన్ కనకరాజు ఇటువంటి మారుమూల గ్రామమైన
తన పుట్టిన సొంత ఊరిలోనే ప్రారంభించి
నిర్వహించి గర్వించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థుల కృషి ఎంత అయితే ఉందో ఉపాధ్యాయుల కష్టం రెట్టింపు స్థాయిలో ఉంటుందని అన్నారు .కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన చైర్మన్ కనకరాజు కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఉపయోగించడం విద్యార్థులు దానిపై వివరణ వివరిస్తున్న తీరు వారిలో విద్యా ప్రతిభను తెలియపరుస్తున్నదని అన్నారు. ప్రధానంగా ఓ చిన్నారి విద్యార్థిని 'అమ్మ ప్రేమపై' పాటరూపంలో అమ్మ యొక్క గొప్పతనాన్ని వివరించిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జల్లూరి సత్యనారాయణ, కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ త్రినాధ్ రావు
డైరెక్టర్,ప్రవళిక ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఫిర్యాదులు వస్తే సహించేది లేదు

* ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి
* తల్లిదండ్రుల సమావేశంలో ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి



**గంగవరం, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:**
:విద్యార్థులకు అసౌకర్యం కలిగే విధంగా ఉన్న తిరిగి పాఠశాలపై ఫిర్యాదులు ఇచ్చిన సహించేది లేదని విద్యార్థుల భవిష్యత్తు తనకు ముఖ్యమని రంపచోడవరం శాసనసభ్యురాలు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్ మిరియాల శిరీష దేవి హెచ్చరించారు.
కూటమి ప్రభుత్వం విద్యార్థుల కొరకు ప్రవేశ పెట్టిన పథకాలు అమోఘమని అన్నారు. గంగవరం మండలం కొత్తాడ కస్తూరా గాంధీ బాలికల పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటి వైస్ చైర్మన్..కె సూర్యలక్ష్మి అధ్యక్షతన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కస్తూరిబా బాలిక విద్యాలయం ప్రిన్సిపాల్ కె. పద్మావతి సౌజన్యంలో మా తెలుగు తల్లికి మల్లెపూ దండ గేయంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం గత ప్రభుత్వం కంటే ప్రస్తుత కూటమి ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందన్నారు. ప్రతీ విద్యార్థి పై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టేలా తగు శ్రద్ధ వహించేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అలాగే తమ పిల్లలపై తలిదండ్రులు కూడా పూర్తి పర్యవేక్షణతో ఉండాలని కోరారు. విద్యార్థులకు తల్లికి వందనం వర్తింప జేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అని కొనియాడారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో కేవలం ఇంట్లో ఒక్క పిల్లాడికి మాత్రమే పథకం వర్తింపు జేస్తే మన ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉన్నా వారికి తల్లికి వందనం అందించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల కొరకు నాణ్యమైన ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు అందిస్తుందని అలాగే వసతి గృహాల్లో వారికి అదనంగా కొన్ని రకాల సదుపాయాలు కల్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకి దోహద పడుతుందని స్పష్టం చేసారు. గత ప్రభుత్వంలో తల్లిదండ్రుల సమావేశాలే కరువయ్యాయని ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో చాలా మంచిగా ఇలాంటి సమావేశాలు పండుగ వాతావరణంలో ఏర్పాటు చేయటంతో పాటూ ఆయా పాఠశాల, కళాశాల, వసతి గృహాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో వారే గుర్తించి పరిస్కారం కొరకు సూచనలు చేసే వెసలుబాటు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. అలాగే విద్యాలయాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన ద ృష్టిలో పెడితే పరిస్కారం చేస్తానని హామీ ఇచ్చారు. విద్యావ్యవస్థ ద్వారా కలిగే జ్ఞానంతో పాటూ అన్ని రంగాల్లో జ్ఞానము సంపాదించాలన్నారు. ఆడపిల్లలు ఎలాగ ఉండాలన్న దానిపై వారిని చైతన్యం చేశారు. సామాజిక మాధ్యమాల ద్వారా కలిగే నష్టాలపై క్షుణ?ంగా వివరించారు. కాబట్టి అలాంటి
దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు ఖచ్చితంగా పిల్లల పురోభివ ృద్ధి పై ఎప్పటి కప్పుడు వారి తల్లిదండ్రులకు తెలియ జేయాలన్నారు. ప్రతీ విద్యార్థి యోగ క్షేమాలు పై నిత్యం పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పాఠశాలలో కొన్ని రకాల సమస్యలు ఉన్నట్లు ముఖ్యంగా త్రాగునీటి సమస్య ఉందన్నారు. నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఇంకా తన ద ృష్టిలో పలు సమస్యలు ఉన్నాయని అలాంటి సమస్యలు పునరావ ృతం కాకుండా చూసుకోవాలని యాజమాన్యానికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏజెన్సీ జిల్లా విద్యా శాఖా ధికారి మల్లేశ్వరరావు, గంగవరం మండల విద్యా శాఖాధికారి మల్లేశ్వరరావు , ఎంపీడీఓ లక్ష్మణరావు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ తురక లక్ష్మణరావు, మొల్లేరు సొసైటీ చైర్మన్ పాము అర్జున్, మండలం పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, ఎంపీటీసి పండా ఆదినారాయణ, దుమ్ముల భాను, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, బీజేపీ మండలం పార్టీ అధ్యక్షులు పుట్టపల్లి నీలాలమ్మ, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, శారపు సత్యవేణి, మాజీ సర్పంచ్ పరమేశ్వర దొర, తెదేపా నాయకులు పూలే రాజు, కారం ప్రసాద్, రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ తుర్రం రంగబాబు, గంగవరం సిడిపిఓ వి.సుచరిత ఆదిలక్ష్మి, ఉపాధి హామీ ఏపీఓ ప్రకాష్ , ఎస్సై వెంకటేష్ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు,తల్లిదండ్రులు ,పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పామర్రు జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం.




**కె గంగవరం పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:**
:కే గంగవరం మండలంలోని అన్ని పాఠశాలలోని మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు.అన్ని పాఠశాలలో వాతావరణం నెలకొంది. ఈ సమావేశంలో విద్య కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఒక ముఖ్య ఉద్దేశంతో నిర్దేశిత లక్ష్యంతో పిటిఎం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం విద్యార్థులకు ఒక దిశా నిర్దేశంగా దోహదపడుతుందన్నారు.ఈ ఆత్మీయ సమావేశాల ద్వారా పిల్లలు ఏ విధంగా చదువుకుంటున్నారు,ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తున్నారు అనేది తల్లిదండ్రులకు అవగాహన కలుగుతుందన్నారు.కే.గంగవరం మండలం పామర్రులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మెగా పేరెంట్ – టీచర్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ బి. చంద్రశేఖర్ అధ్యక్షతన, మండల తాసిల్దార్ శివ ప్రసాద్ పర్యవేక్షణలో ఈ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షురాలు పంపన నాగమణి సుబ్బారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు, దాతలు, పూర్వ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సమావేశానికి 90మందికి పైగా తల్లిదండ్రులు, 103 మంది విద్యార్థినులు మరియు విద్యార్థులు హాజరవడంతో కళాశాల పరిసరాలు సందడి చేశాయి.కే గంగవరం మండలం కోటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ ఏ నాగరాజు,విద్య కమిటీ చైర్మన్

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రుల పైనే ఆధారపడి ఉంది.



**కిర్లంపూడి, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:**
విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులపైనే ఆధారపడి ఉందని జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కిర్లంపూడి శ్రీ కొక్కొండ రామశేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమణికుమారి ఆధ్వర్యంలో, సర్పంచ్ గుడాల శ్రీలతా రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జ్యోతుల నవీన్ కుమార్,తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ సి సి విద్యార్థులు వారికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపైనే ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, వీరవరం,కిర్లంపూడి సొసైటీ అధ్యక్షులు తోట గాంధీ, కుర్ల చినబాబు, విద్యా కమిటీ చైర్మన్ ఆళ్ల బాబులు, సీనియర్ రాజకీయ నాయకులు ఎస్.ఎస్.రాంకుమార్, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు, భూపాలపట్నం ప్రసాద్, టిడిపి నాయకులు తూముకుమార్, కాళ్ళ వెంకటేష్, మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు, దాడి చినబుజ్జి, గౌతు చిన్న, గంధం ప్రభాకర్, అధిక సంఖ్యలో కూటమి నాయకులు, విద్యార్థుల తల్లితండ్రులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాకినాడలో తీరభద్రతపై పటిష్ట చర్యలకు మద్దతుగా సమగ్ర విడువ




**జిల్లా అధికారుల తాజా ఆదేశాలు**

**కాకినాడ, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:**
జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు నేతృత్వంలో శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయిలో కోస్టల్ సెక్యూరిటీ కమిటీ సమావేశంలో సముద్ర తీరంలో ప్రమాదాలు నివారించేందుకు భద్రత చర్యలను పెంపొందించాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో మత్స్య శాఖ, మెరైన్ సెక్యూరిటీ పోలీస్, ఇండియన్ కోస్ట్ గార్డ్ ,పోర్టు, నేవీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.పండుగల సందర్భంగా మరియు స్నానాల సమయంలో ప్రజలు సముద్రాల్లోకి ఎక్కువగా వెళ్లే అవకాశం ఉన్నదంటే, భద్రతా సిబ్బంది ు తీరభద్రత రక్షకులు, సమన్వయ బృందాలు ు షెడ్యూల్ ప్రకారం పెట్రోలింగ్ చేసి, సముద్రంలోకి వెళ్లేవారిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మత్స్యకారుల వేటాకాలంలో ప్రమాదాలు రాకుండా జాగ్రత్తలు ు గజఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచడం, వాతావరణ మార్పులు, వేటాపై అవగాహన సదస్సులు నిర్వహించడం వంటి అవకాశాలను ప్రోత్సహించారు. ప్రత్యేకంగా ఎన్టీఆర్ బీచ్, సూర్యారావుపేట బీచ్, ఉప్పాడ బీచ్ వంటి క్రమబద్ధ పర్యటక బీచ్‌ల వద్ద భద్రత చర్యలను మరింత బలోపేతం చేయాలని ఆదేశాలిచ్చారు. మత్స్యకారులకు, స్నానాలకు వస్తున్న ప్రజలకు మరియు తీరదోపిడికి బాధ్యులైన అధికారులకు ఒక సమన్వయ బృందంగా వ్యవహరించ మని పై సమావేశంలో స్పష్టం చేశారు.

## మట్టి ఆరోగ్యం - మనందరి ఆరోగ్యం

- మనం మట్టిని రక్షిసే..మట్టి మనల్ని రక్షిస్తుంది - డా. అడ్డాల



**కాకినాడ,పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5:**ప్రపంచ మట్టి దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో అకాడమిక్ డైరెక్టర్ డా. బి.ఇ.వి.ఎల్. నాయుడు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలిసి పలు రకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా డా.నాయుడు మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ నేల దినోత్సవం నిర్వహిస్తారని,నేల ఆరోగ్యం, భూవనరుల సుస్థిర నిర్వహణకు సంబంధించిన అవగాహన పెంపుదల ప్రధాన లక్ష్యమని తెలిపారు. మనం తీసుకునే ఆహారంలో 95% నేల నుంచే లభిస్తుందని, నేల మొక్కల పెరుగుదల, నీటి శుద్ధి, కార్బన్ నిల్వ, జీవావరణ వ్యవస్థల నిర్వహణకు ఆధారం అని అన్నారు.శ్రీ సత్య దంత వైద్యశాల అధినేత డా.అడ్డాల మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా 33% నేలలు క్షీణించాయని, దీనికి పోషకాల లోపం, ఉప్పు పేరుకుపోవడం, రసాయనాల అధిక వాడకం,నీటి కాలుష్యం, పారిశ్రామిక వ్యర్థాలు ప్రధాన కారణాలని వివరించారు. నేల ఆరోగ్యం దెబ్బతినడం వలన పంట ఉత్పాదకతతో పాటు ఆహార పోషకాల స్థాయిలు కూడా తగ్గిపోతున్నాయని చెప్పారు.దీనికి తీసుకోవాల్సిన చర్యలుగా ౻ సేంద్రీయ ఎరువుల వినియోగం౻ సుస్థిర నేల నిర్వహణ పద్ధతుల ఆచరణ౻ తడి%–%పొడి చెత్త వేరు చేయడం౻ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటికాలుష్యాన్నినివారించడం౻ మొక్కలు నాటడం౻ భూసార పరీక్షల ద్వారా నేల పోషకాల స్థాయి తెలుసుకోవడం వంటి చర్యలను సూచించారు. "భూమి తల్లి మనిషి అవసరాలన్నీ తీరుస్తోంది%ౌ% కాని మనం మాత్రం తిరిగి ఏమీ ఇవ్వలేకపోతున్నాం. మనం మట్టిని రక్షిస్తే, మట్టి మనల్ని రక్షిస్తుంది" అని డా. అడ్డాల పేర్కొన్నారు.కార్యక్రమంలో తేజేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అడ్డతీగల మండలంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం...

**అడ్డతీగల, పబ్లిక్ వ్యూ: ,డిసెంబర్ 5::** శుక్రవారం అడ్డతీగల మండలంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎంపీపీ స్కూల్ దుప్పలపాలెం, ఎంపీపీ స్కూల్ రాయపల్లి ఆశ్రమ యుపి స్కూల్ రాయపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపల్లి పాఠశాల లో కార్యక్రమం నిర్వహించారు.
ఈకార్యక్రమంలోతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల యొక్క నైపుణ్యాల అభివృద్ధి కొరకు కృషి చేయాలని. విద్యార్థులకు ప్రగతి పత్రాలను ఇవ్వాలని, వీటి ద్వారా విద్యార్థుల యొక్క స్థాయి తల్లిదండ్రులకు తెలుస్తుందని వీరిని, నైపుణ్యాలు అభివృద్ధి చేయుటకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలని దీనిలో విద్యార్థుల యొక్క ప్రగతి, హాజరు, ఆరోగ్య విషయాలు వారి అలవాట్లు, అభివృద్ధిలో మొదలైన విషయాలు నమోదు చేయ బడతాయన్నారు . విద్యార్థులు ప్రదర్శించిన టి ఎల్ ఎం , హెచ్ పి సి కార్డులో పి ఎ ఆర్ ఎల్ , ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ ద్వారా పొందిన, అభివృద్ధి రికార్డులు జాదుయి మిఠారా కిట్స్ ప్రదర్శనను పరిశీలించారు.



# పవన్ ఫ్యూచర్ ప్లాన్స్...

**పబ్లిక్ వ్యూ డెస్క్:** కూటమిలో ఆయనే కీలకం. ముగ్గురు మంత్రులు, 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు. ఇప్పుడు ఆయన బలం ఇదే. రాబోయే రోజుల్లో రాజకీయంగా ఇంకా బలపడాలనుకుంటున్న సేనాని..తన సైన్యం బలాన్ని మరింత పెంచుకునే పనిలో పడ్డారు. అందుకోసం ఏకంగా ఫైవ్ పాయింట్ ఫార్ములా రెడీ చేశారట. గల్లీ టు ఢిల్లీ..లోకల్ టు లోక్‌సభ వరకు..పార్టీకి ఓ స్ట్రక్చర్ ఉండేలా కమిటీల ఏర్పాటుకు రెడీ అయ్యారట.అధికారంలో ఉన్నామని రిలాక్స్ అవడం లేదు. తాను పని చేస్తున్నారు. పార్టీని బలోపేతం చేయాలని కలలు కంటున్నారు. పది కాలాల పాటు జనసేన పార్టీ ఉండేలా.. స్పెషల్ మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తున్నారట ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్. పార్టీకి బలమైన పునాదులు వేసే దిశగా..గ్రామ స్థాయి నుంచి లోక్‌సభ ఎంపీ వరకు..అన్ని స్థాయిల్లో బలమైన కమిటీల ఏర్పాటుకు మిషన్ స్టార్ట్ చేయబోతున్నారట.కూటమిగా పవర్‌లోకి వచ్చి 15 నెలలు అయిపోతున్న టైమ్‌లో ఫ్యూచర్ పాలిటిక్స్‌పై ఫోకస్ పెట్టారు. తనతో సహా గెలిచిన 21 మంది ఎమ్మెల్యే సీట్లను, రెండు పార్లమెంట్ స్థానాలను తిరిగి నిలబెట్టుకోవడంతో పాటు..రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో క్యాడర్, లీడర్ల బలోపేతం కోసం స్పెషల్ యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నారట. గ్రామ, మండల, నియోజకవర్గాల వారీగా ఐదుగురు సభ్యులతో కూడిన ఫైవ్ మెన్ కమిటీలు వేసేందుకు సిద్ధమవుతున్నారట పవన్. ఈ కమిటీ ఇటు జనసేన పార్టీ కోసం పని చేయడంతో పాటు..అటు అభివృద్ధి కోసం తమవంతు ప్రయత్నం చేసేలా రూపకల్పన చేస్తున్నారట.జనసేన క్యాడర్, లీడర్లు..పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. అభివృద్ధిలో, మౌలిక వసతుల ఏర్పాటులో క్రియాశీలకంగా పనిచేసేలా క్యాడర్, లీడర్లను మోటివేట్ చేస్తూ వస్తున్నారు పవన్. అందులో భాగంగా ఐదుగురు సభ్యుల కమిటీని తెరమీదకు తెచ్చారట. గ్రామ, మండల, శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిల్లో ఐదుగురు సభ్యులతో కమిటీలు వేస్తామంటున్నారు. ఈ కమిటీ పార్టీ కార్యక్రమాల నిర్వహణతో పాటు అభివృద్ధి పనుల్లోనూ పాల్గొనేలా చేయాలని భావిస్తున్నారు. ప్రతి కమిటీలోనూ మహిళల ప్రాతినిధ్యం తప్పనిసరి అని, ఒకరు లేదా ఇద్దరు వీర మహిళలకు చోటు కల్పించాలని అనుకుంటున్నారుపిఠాపురం నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా ఐదుగురు సభ్యులతో కమిటీ వేయగా..ఆ కమిటీ పనితీరును పరిశీలించాక..మిగతా అన్ని ప్రాంతాల్లో కమిటీలు వేయాలని పవన్ డిసైడ్ అయ్యారట. సేమ్‌టైమ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, వివాదాల పరిష్కరానికి కూడా..కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ వింగ్‌ను కూడా ఏర్పాటు చేయబోతున్నారట.పైలెట్ ప్రాజెక్టుగా మొదట ఐదుగురు సభ్యుల కమిటీని పిఠాపురం నుంచి ప్రారంభించారు. పిఠాపురంలో ఆరు నెలల పాటు పరిస్థితులను గమనించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఇదే విధంగా పార్టీని బలోపేతం చేసేందుకు నేతలకు ప్రత్యేక బాధ్యతలను అప్పచెప్పినట్లు సమాచారం. పిఠాపురం మోడల్‌ను త్వరలో మిగతా నియోజకవర్గాల్లో కూడా అమలు చేయబోతున్నారట. ఫ్యూచర్ బేస్డ్ పొలిటికల్ ప్లాన్స్‌లో భాగంగా పార్టీ స్ట్రక్చర్‌పై పవన్ పెడుతున్న ఫోకస్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. పిఠాపురం ఎమ్మెల్యేగా ఉన్న ఆయన..తన సీటును పదిలం చేసుకునేందుకు పార్టీకి బలమైన పునాదులు వేసేలా ప్లాన్ స్టార్ట్ చేశారటగోదావరి జిల్లాలను తన రాజకీయ క్షేత్రానికి కేంద్రంగా మార్చుకునేలా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడున్న బలం చెక్కుచెదరకుండా ఉండాలంటే..భవిష్యత్‌లో పార్టీ ఇంకా బలపడి ఎదగాలంటే..ప్రజలకు మరింత దగ్గర కావాలన్నది పవన్ వ్యూహమంటున్నారు. అందుకే ఫైవ్ మెన్ కమిటీలను ఏర్పాటు చేసే ఆలోచనకు శ్రీకారం చుట్టారట. పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ స్కెచ్ రెడీ చేస్తున్నారట పవన్. పంచసూత్ర ద్వారా పవన్ పార్టీని ఎలా బలోపేతం చేస్తారో..ఆ కమిటీలు పార్టీ యాక్టివిటీని, డెవలప్‌మెంట్‌ను ఎలా బ్యాలెన్స్ చేస్తాయో చూడాలి

# ఐ ప్యాక్... ప్యాచప్...

**పబ్లిక్ వ్యూ డెస్క్:** బీహార్ ఫలితం దేశంలో చాలా రాజకీయ పార్టీలకు ఒక సంకేతాలు ఇచ్చినట్లు అయింది. అక్కడ బిజెపి, జెడియు గెలుపు.. ఆర్జెడి, కాంగ్రెస్ ఓటమిని పక్కన పెడితే.. ప్రశాంత్ కిషోర్ ఓడిపోయిన తీరుతోనే దేశం యావత్తు ఆసక్తిగా చూసింది. ఈ ప్రశాంత్ కిషోర్ యేనా ఇప్పటివరకు రాజకీయ పార్టీలను గెలిపించింది? అంటూ విశ్లేషించే దాకా పరిస్థితి వచ్చింది. అయితే రాజకీయ వ్యూహకర్తలంటే కొంచెం సాంకేతికతను జోడించి.. రాజకీయ వ్యూహాలు చేయడమా అనే ప్రశ్న ఎదురవుతోంది. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రశాంత్ కిషోర్ ప్రవేశంతోనే రాజకీయ వ్యూహకర్తల శకం ప్రారంభం అయింది. ఇప్పుడు ఆయన ఓటమితోనే అదే రాజకీయ వ్యూహకర్తల ముగింపు మొదలవుతుందని అంచనాలు ఉన్నాయి. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక నిర?యానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఏపీలో రుషిరాజ్ సింగ్ నేతృత్వంలోని ఐపాక్ టీం సేవలకు స్వస్తి పలకనున్నట్లు సమాచారం. గతంలో ప్రశాంత్ కిషోర్ ఐప్యాక్ టీంకు సారథ్యం వహించగా.. ఆయన బీహార్ ఎన్నికల వైపు వెళ్లడంతో ఆ బాధ్యతలను రుషిరాజ్ సింగ్ చూసుకున్నారు. కానీ ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ ఓటమితో వ్యూహకర్తలకు వందల కోట్ల రూపాయలు అనవసరంగా పోశామన్న బెంగ వైసీపీ నాయకత్వంలో ఉన్నట్లు తెలుస్తోంది. 2017లో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసే సమయంలో ప్రశాంత్ కిషోర్ వైసిపి వ్యూహకర్తగా నియమింపబడ్డారు. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి విపరీతమైన ఆదరణ ఉండేది. ప్రజల్లో విపరీతమైన సానుభూతి కూడా ఉండేది. ఆ పై ఒక్కసారి ఓడిపోయారన్న సానుభూతి కూడా ప్రజల్లో మిక్కిలిగా ఉండేది. ఆ సమయంలో పాదయాత్ర చేస్తే జనాదరణ విపరీతంగా వచ్చింది. దానికి ప్రశాంత్ కిషోర్ టీం పబ్లిసిటీ తోడైంది. అది మొదలు ప్రశాంత్ కిషోర్ వ్యూహాలు బాగానే పనిచేసాయి. ఆయన సొంత రాష్ట్రం లో రాజకీయాలు చేసేందుకు వ్యూహకర్త పదవి నుంచి తప్పుకున్నారు.రుషిరాజ్ సింగ్ కు ఆ బాధ్యతలు కట్టబెట్టారు. అయితే ఐదేళ్లపాటు వైసీపీ కోసం పనిచేసిన ఐపాక్ టీం పట్ల పూర్తి నమ్మకం పెట్టుకున్నారు జగన్. వారిచ్చిన నివేదికలనే నమ్ముకున్నారు. పార్టీ నేతలు వద్దని వారించినా వినలేదు. అయితే ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ అనే వ్యూహకర్త ఓడిపోవడంతో జగన్మోహన్ రెడ్డికి తత్వం బోధపడిందట.అయితే ప్రశాంత్ కిషోర్ లేకపోవడం వల్లే జగన్మోహన్ రెడ్డికి మొన్నటి ఎన్నికల్లో ఓటమి అని అంతా భావించారు. దీనికి తోడు ప్రత్యేక హెలికాప్టర్లో చంద్రబాబు ఇంటికి వచ్చి విందు కూడా చేశారు. ఆయన ఇచ్చిన సలహాలతోనే ముందుకెళ్లడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది అని టిడిపి శ్రేణులు అంచ నాకు వచ్చాయి. అయితే బీహార్లో ఆయన ఓడిపోవడంతో ఇప్పుడు తెలుగు రాజకీయ పార్టీల్లో ఒక రకమైన చేంజ్ కనిపిస్తోంది. పార్టీలకు ప్రజాభిమానం ఉంటే గెలుపు.. ప్రజా వ్యతిరేకత ఉంటే ఓటమి ఖాయమని.. అనవసరంగా వ్యూహకర్తల చేతుల్లో వందల కోట్లు పెట్టి చేతులు కాల్చుకోవడం అనేది మంచి పద్ధతి కాదని నేతలు అభిప్రాయపడుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రశాంత్ కిషోర్ ను తెచ్చుకున్న.. తెలుగుదేశం పార్టీకి పీకే సలహాలు లేకపోయినా ఫలితం అలానే వచ్చేదట. ఎంతటి ప్రశాంత్ కిషోర్ అయినా ప్రజల మనసును మార్చలేరు కదా. కేవలం వ్యూహకర్త అంటే ఏవేవో లెక్కలు చెప్పడమే తప్పించి మరొకటి కాదన్న అభిప్రాయం కూడా ఉంది.

# ఏపీలో పెరగనున్న 50 నియోజకవర్గాలు

**పబ్లిక్ వ్యూ డెస్క్:** ఏపీలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలు పెరగనున్నాయి. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఏపీ విభజన సమయంలోనే తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుందని చెప్పుకొచ్చారు. అయితే విభజన జరిగి పదేళ్లు దాటుతున్న ఇంతవరకు నియోజకవర్గాల సంఖ్య పెరగలేదు. దీనికి కారణం జనగణన, కుల గణన జరగకపోవడమే. అయితే వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి జనగణన ప్రారంభం కానుంది. 2027 ఫిబ్రవరి వరకు కొనసాగనుంది. అటు తరువాత కుల గణన మొదలుకానుంది. రిజర్వేషన్ల అంశము ఒక కొలిక్కి రానుంది. అప్పుడే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తవుతుంది. 2029 నాటికి నియోజకవర్గాల పునర్విభజన పూర్తి చేసి ఎన్నికలకు వెళ్లాలన్నది కేంద్ర ప్రభుత్వ ప్రణాళికగా తెలుస్తోంది.ఏపీలో దాదాపు 50 అసెంబ్లీ నియోజకవర్గాలు పునర్విభజనలో పెరగనున్నాయి. ప్రతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు పెరిగే పరిస్థితి కనిపిస్తోంది. తద్వారా ఇప్పుడు ఉన్న 175 అసెంబ్లీ సీట్లకు గాను.. అదనంగా మరో 50 సీట్లు పెరుగుతాయి. 225 అసెంబ్లీ స్థానాలతో ఏపీ శాసనసభ కొలువుదీరనుంది. 294 అసెంబ్లీ స్థానాలతో పటిష్టమైన స్థితిలో ఉండేది ఉమ్మడి ఏపీ. 42 పార్లమెంట్ స్థానాలు ఉండేవి. తెలంగాణ విభజనతో ఆ రాష్ట్రానికి 117 అసెంబ్లీ సీట్లతో పాటు 17 పార్లమెంట్ స్థానాలు దక్కాయి. ఏపీకి మాత్రం 175 అసెంబ్లీ సీట్లతో పాటు 25 పార్లమెంట్ స్థానాలు మిగిలాయి. పునర్విభజనతో ఏపీతోపాటు తెలంగాణలో సైతం సీట్లు పెరుగుతాయి.చివరిసారిగా 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పుడు కేంద్రంలో యూపీఏ అధికారంలో ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టింది. ఆ సమయంలో పునర్విభజన జరగడంతో అధికార కాంగ్రెస్ పార్టీకి లాభించింది. అప్పట్లో టిడిపికి బలమైన నియోజకవర్గాలను అడ్డగోలుగా చీల్చారు. రిజర్వేషన్లను సైతం మార్చేశారు. అయితే పునర్విభజన ఎప్పుడు జరిగినా అధికార పార్టీకి ప్రయోజనమే. పైగా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి. ఆపై బిజెపి సైతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది. పైగా మూడు పార్టీలు 2029 ఎన్నికల్లో కలిసి వెళ్లేందుకు నిర?యం తీసుకున్నాయి. దీంతో సహజంగానే సీట్ల సంఖ్య పెరిగితే కూటమిలో అభ్యర్థులకు సర్దుబాటు చేయడానికి వీలుంటుంది. అయితే అధికార పార్టీలో సర్దుబాటు కాని వారు అసంతృప్తితో ఉంటారని.. వారంతా తమ వైపు వస్తారని అంచనా వేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.

# మాజీ మంత్రులకు చెక్...

**పబ్లిక్ వ్యూ డెస్క్:**
వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పూర్తి ఫోకస్ పెట్టారు. అయితే ఆయన ఇప్పుడు కొందరు మాజీ మంత్రుల విషయంలో కఠినంగా ఉన్నారు. పాత స్థానాలు ఇచ్చే అవకాశం లేదని.. తాను సూచించిన చోటకు వెళ్లాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. అయితే ఇదివరకు పరిస్థితి ఉంటే అధినేత చెప్పిన మరుక్షణం వెళ్లేవారు. కానీ ఆయన మాజీ ముఖ్యమంత్రి అయ్యారు. ఆపై క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తాము వెళ్లలేమని మాజీ మంత్రులు మొండికేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు ఇలానే చెప్పి పంపించారని.. ఇప్పుడు కూడా మాపై ప్రయోగాలు ఏంటి అని మాజీ మంత్రులు అధినేతను ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే పార్టీలో కొనసాగలేమని చెబుతున్నారు. అయితే ఈ పరిస్థితి ఎదుర్కొంటున్న మాజీ మంత్రులు కూటమి పార్టీల్లో చేరలేరు. ఎందుకంటే వీరంతా అధినేత జగన్మోహన్ రెడ్డికి వీర విధేయులు. ప్రత్యర్థులపై చెలరేగిపోయేవారు. అందుకే వీరిని తీసుకునేందుకు ఏ పార్టీ కూడా ముందుకు రావడం లేదు. వైసీపీలో ఉండలేక వీరంతా రాజకీయ సన్యాసం చేసుకునేందుకు సిద్ధపడుతున్నారని తెలుస్తోంది.నెల్లూరు అంటే గతంలో గుర్తుకొచ్చే పేరు అనిల్ కుమార్ యాదవ్. అటువంటి అనిల్ ఇప్పుడు నెల్లూరు జిల్లాలో అనామకుడు. కనీసం పరిగణలో కూడా లేరు. రెండుసార్లు నెల్లూరు సిటీ నుంచి గెలిచిన ఆయన మొన్నటి ఎన్నికల్లో నరసాపురం ఎంపీ స్థానానికి పోటీ చేసి దారుణంగా ఓడిపోయారు. ఆయన ఇప్పుడు తిరిగి నెల్లూరు సిటీని కోరుకుంటున్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం రకరకాల పేర్లు చెప్పి అక్కడకు వెళ్లాలని సూచిస్తున్నారు. అటు ప్రకాశం, ఇటు గుంటూరులో సీట్లు ఇస్తామని చెబుతుండడంతో చాలా ఆవేదనతో ఉన్నారు అనిల్ కుమార్ యాదవ్. నెల్లూరు సిటీ ఇస్తే రాజకీయాలు చేస్తా.. లేకుంటే మానుకుంటా అన్నట్టు ఉన్నారు పక్క రాష్ట్రంలో వ్యాపారాలు చేసుకుని అప్పుడప్పుడు వచ్చి రాజకీయ విమర్శలు



చేసి వెళ్లిపోతున్నారు.మరో మాజీ మంత్రి విడదల రజిని పరిస్థితి కూడా అలానే ఉంది. 2019 ఎన్నికలకు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి చిలకలూరిపేట టికెట్ కొట్టేశారు. ఎమ్మెల్యే అయిపోయారు కూడా. తరువాత మంత్రి అయ్యారు. ఒక సిట్టింగ్ మంత్రిగా ఉంటూ ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని చెప్పి జగన్ ఆమెను గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి పంపించారు. అయితే అక్కడ ఆమె దారుణంగా ఓడిపోయారు. తిరిగి చిలకలూరిపేట వచ్చి రాజకీయాలు చేసుకుంటున్నారు. కానీ ఆమెను ఇప్పుడు రేపల్లె వెళ్ళమంటున్నారు జగన్మోహన్ రెడ్డి. ఉంటే చిలకలూరిపేటలో రాజకీయం చేస్తాను తప్ప తాను రేపల్లె వెళ్లను అని తేల్చేస్తున్నారు రజని. ఆమె కూడా కూటమి పార్టీలో చేరలేక రాజకీయ సన్యాసమే శరణ్యం అని భావిస్తున్నారు. అయితే ఒక్క ఇద్దరు మాజీ మంత్రులే కాదు. అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్, జోగి రమేష్ లాంటి వారు సైతం ఇష్టం లేని నియోజకవర్గాల్లోనే కొనసాగుతున్నారు. అయితే ఇక్కడ ఒకటి గమనించుకోవాలి. ఈ నేతలంతా జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయులే. విధేయత చూపిన వారికి నచ్చిన పని చేయాలే కానీ.. ఇలా తమపై ప్రయోగం చేయడం ఏంటనేది వీరి వాదన

# సీతారాం... రాం...రాం...

**పబ్లిక్ వ్యూ డెస్క్:**
ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రస్తుతం సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయినట్లుంది. అప్పడప్పుడు కనిపిస్తున్నారు. కనీసం తన నియోజకవర్గమైన ఆముదాల వలసలో జరుగుతున్న పరిణామాలపై కూడా తమ్మినేని సీతారాం స్పందించకపోతుండటంపై వైసీపీ హైకమాండ్ అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. సీనియర్ నేతగా ఆయన రాష్ట్ర వ్యాప్త సమస్యలపై ఉద్యమించాల్సిన తరుణంలో కనీసం ఆముదాల వలస పరిణామాలపై కూడా స్పందించకపోవడం పై వైసీపీ నాయకత్వం సీరియస్ గా ఉంది. గతంలో ఐదేళ్ల పాటు స్పీకర్ గా ఉన్న తమ్మినేని సీతారం మొన్నటి ఎన్నికలలో ఓటమి పాలయిన ఉత్తరాంధ్రలో కీలకనేత తమ్మినేని సీతారాం సైలెంట్ గా మారడం సహించలేకపోతున్నారు.తమ్మినేని సీతారాం గత కొద్ది రోజుల నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. తమ్మినేని సీతారాం రాజకీయ ప్రస్థానం తెలుగుదేశం పార్టీ నుంచి ప్రారంభమయింది.

తర్వాత ఆయన 2008లో ప్రజారాజ్యం పార్టీలో చేరారు. 2009 ఎన్నికలలో పోటీ చేసి ఓటమి పాలయిన అనంతరం తిరిగి ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు.అయితే వైసీపీ ఆవిరావేం తర్వాత తమ్మినేని సీతారాం వైసీపీలో చేరారు. 2014లో ఆముదాల వలస నుంచి పోటీ చేసినా ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికలలో గెలిచి వైసీపీ అధికారంలోకి రావడంతో స్పీకర్ గా పనిచేశారు. ఐదేళ్ల పాటు ఆయన ఏపీకి స్పీకర్ గా బాధ్యతలను నిర్వర్తించారు. రాజకీయాల్లో ఓటములు సహజం. ఓడిపోయినంత మాత్రాన పార్టీని వదిలేసుకుంటే ఎలా? అన్న ప్రశ్న క్యాడర్ నుంచి వస్తుంది.తమ్మినేని సీతారాంను ఆముదాలవలస ఇన్ ఛార్జి పదవి నుంచి తప్పించి శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ ఇన్ ఛార్జిగా జగన్ నియమించారు. 1999 నుంచి టీడీపీ నుంచి ఆముదాలవలస లో గెలిచిన తమ్మినేని సీతారాంకు తర్వాత ఎమ్మెల్యే కావాడానికి పదేళ్ల సమయం పట్టింది.

వైసీపీ నుంచి మూడు సార్లు టిక్కెట్ పొంది ఒక్కసారి మాత్రమే గెలిచారు. తమ్మినేని సీతారాం తన సమీప బంధువు టీడీపీ ఎమ్మెల్యే కూనరవికుమార్ పై కనీసం విమర్శలు చేయడానికి కూడా ఎందుకు వెనకడుగు వేస్తున్నారన్న అనుమానాలు అందరిలోనూ కలుగుతున్నాయి. అలాగని వైసీపీని వీడి వేరే పార్టీలో చేరే అవకాశం కూడా లేదు. ఎందుకంటే తమ్మినేని సీతారాంకు ఏ పార్టీ గేట్లు ఓపెన్ కావు. ఆ విషయం తెలిసి కూడా ఎన్నికలకు ముందు బయటకు వచ్చి చెలరేగిపోవాలని ఆయన చూస్తున్నాడేమోనన్న సెటైర్లు వినిపిస్తున్నాయి.

# ల్యాండ్ బ్యాంక్ కు ఎండ్ ఎప్పుడు

**పబ్లిక్ వ్యూ డెస్క్:**
చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకలా, రాకపోతే మరోలా ఉంటారన్నది అందరూ చెప్పే మాట. ప్రస్తుతం రాజధాని అమరావతి విషయంలో చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర?యాల వెనక అదృశ్య శక్తి ఏదో ఉందని అంటున్నారు. చంద్రబాబు నాయుడు ఇప్పటి నుంచి కాదు.. సహజంగానే 1995 నుంచి ఆయన ప్రభుత్వ రంగ సంస్థలకు వ్యతిరేకం. ప్రయివేటు సంస్థలతోనే వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్ముతారు. అందుకే ఆయన అధికారంలోకి రాగానే నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేశారన్నది మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు లాంటి వారు చెబుతున్న మాట. అందులో కొంత నిజమున్నా.. చంద్రబాబు ఆలోచనలు కూడా ఒకరకంగా కరెక్టేనని అనేవారు కూడా అనేక మంది ఉన్నారు. ప్రభుత్వ రంగంలో ఉండేవారు కష్టించి పనిచేయరని, అదే ప్రయివేటు రంగంలో అయితే ఎక్కువ కష్టపడటమే కాకుండా సంపద సృష్టిలో వారు వేగంగా స్పందిస్తారని భావిస్తారు. అందులో ఏ మాత్రం తప్పులేదు. అయితే రాజధాని అమరావతి విషయంలోనూ చంద్రబాబు దూర దృష్టితోనే భూములను తీసుకుంటున్నారంటున్నారు. ఎందుకంటే.. తొలినాళ్లలో భూములు తీసుకోకపోతే రాజధాని అమరావతి అభివృద్ధి చెందిన తర్వాత అక్కడ భూముల ధరలకు రెక్కలు వస్తాయి. అప్పుడు రైతులు కూడా ఇచ్చేందుకు అంగీకరించరు. అందుకే ముందుగానే అవసరానికి మించి ఎక్కువ కొనుగోలు చేసి ప్రభుత్వం వద్ద ఉంచుకుంటే అది అభివృద్ధికి దోహదపడుతుందని భావిస్తున్నారు. తన ఆలోచన పవన్ కల్యాణ్ ముందు ఉంచబట్టే ఆయన కూడా ఈ ప్రతిపాదనకు అంగీకరించారంటున్నారు.అందులో భాగంగానే తొలి దశలో 34 వేల ఎకరాలు రైతుల నుంచి సేకరించినా.. రెండో దశలో 16,666 ఎకరాలు తీసుకుంటున్నా.. మూడు.. నాలుగు ఇలా అనేక దశల్లో భూసేకరణ ఉంటుందన్నది ప్రభుత్వ వర్గాల అంచనా. రాజధాని అమరావతిలో నిర్మాణాలు పూర్తి కావడా నికి ఇంకా మూడేళ్ల సమయం ఉంది. ఈ మేడేళ్లలో ఇంకొన్ని వేల ఎకరాలను సేకరించి ప్రభుత్వం వద్ద ఉంచుకుంటే భవిష్యత్ ల్యాండ్ బ్యాంక్ గా ఉపయోగపడుతుం దని చంద్రబాబు అంచనా వేస్తున్నట్లు అధికారులే చెబుతున్నారు. అయితే అభివృద్ధి ఎక్కడ? అని ప్రశ్నిస్తున్న వారికి ఇప్పుడు సమాధానం చెప్పాల్సిన పనిలేదని, తన పని తాను చేసుకుపోయే పనిలోనే చంద్రబాబు ఉన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే భూసమీకరణ అని చెబుతున్నారు. మొత్తం మీద చంద్రబాబు ఆలోచన కరెక్టే అయినా వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రజాప్రతినిధులు విఫమయ్యారనే వారు కూడా ఉన్నారు.

# పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

**పబ్లిక్ వ్యూ డెస్క్:**
ధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం, 2014లోని 5(2) సెక్షన్‌ను సవరించే ప్రతిపాదనకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ సవరణ బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదం తర్వాత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంట్ ఆమోదం అనంతరం అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఈ ప్రక్రియ రెండు వారాల్లో పూర్తి కావచ్చని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 5(2) సెక్షన్ ప్రకారం, హైదరాబాద్‌ను 10 సంవత్సరాలు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా పేర్కొన్నారు. అయితే, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని పేరు ఎక్కడా పేర్కొనలేదు, కేవలం "రెసిడ్యువరీ ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్" అని మాత్రమే పేర్కొన్నారు. ఈ లోపం వల్ల రాజధాని విషయంలో చట్టపరమైన అస్పష్టత ఏర్పడింది. 2015లో టీడీపీ ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించినా, గెజిట్ నోటిఫికేషన్ జారీ కాలేదు. అసెంబ్లీలో అమరావతిని ప్రతిపక్ష నేతగా జగన్ కూడా ఆమోదించడంతో ఇక రాజధాని సమస్య ఉండదనుకున్నారు.కానీ 2019-2024 మధ్య జగన్ సీఎం అయ్యాక మూడు రాజధానుల విధానం తెరపైకి తెచ్చారు. అమరావతి ప్రాజెక్టును నిలిపివేశారు. దీనికి వ్యతిరేకంగా అమరావతి రైతులు తీవ్ర పోరాటం చేశారు. న్యాయపరంగా కూడా జగన్ ప్రయత్నాలు సాధ్యం కాలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అమరావతిని ఏకైక రాజధానిగా ప్రకటించడంతో, చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరింది. మే 8, 2025న ఏపీ కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమరావతిని రాజధానిగా చట్టంలో చేర్చాలి అనే ప్రతిపాదన ఆమోదించారు. ఈ ప్రతిపాదనను కేంద్రానికి పంపారు. తాజా సమాచారం ప్రకారం, కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఈ సవరణకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు ప్రక్రియ వేగవంతం చేస్తున్నారు.కేబినెట్ సమావేశంలో ఆమోదం తర్వాత, సవరణ బిల్లును వింటర్ సెషన్‌లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. బిల్లు రెండు సభల్లో ఆమోదం పొందిన తర్వాత, అమరావతిని రాజధానిగా ప్రకటిస్తూ గెజిట్ విడుదల చేస్తారు. ఈ ప్రక్రియ రెండు వారాల్లో పూర్తి కావచ్చని అంచనా. అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో అమరావతికి గెజిట్ వస్తే రైతులు మరితం ధైర్యంగా భూములు ఇచ్చే అవకాశం ఉంది.

వైసీపీ స్టాండ్ ఏంటీ

రాష్ట్ర విభజన చట్టంలోని పదేళ్లకు మించకుండా ఏపీ, తెలంగాణకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కొనసాగింది. ఆ గడువు ముగియడంతో తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతోంది. ఇప్పుడు విభజన చట్టాన్ని సవరిస్తే ఏపీకి కొత్త రాజధాని ఏర్పాటవుతుంది. అప్పుడు అమరావతి అన్‌స్టాపబుల్ అన్న ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ఇక పార్లమెంట్‌లో ఎలాగూ ఎన్డీయే పక్షాలకే బలం ఉండటంతో విభజన బిల్లు పాస్ అవడం ఈజీ కానుంది.అయితే అమరావతి బిల్లు పార్లమెంట్‌కు వచ్చినప్పుడు వైసీపీ సభ్యులు మద్దతిస్తారా లేదా అన్నది కూడా ప్రజల్లో చర్చ పెట్టాలని చూస్తోందట కూటమి. భవిష్యత్‌లో మళ్లీ రాజధాని మార్పుపై ఎలాంటి నిర?యాలు జరగకుండా ఉండాలనే ఉద్దేశంతోనే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్ట సవరణకు శ్రీకారం చుట్టింది.విభజన చట్టంలోని సవరణ ముసాయిదాకు కేంద్ర న్యాయశాఖ ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ ముసాయిదాను ప్రధాని ఆధ్వర్యంలోని కేంద్ర క్యాబినెట్ ఆమోదించాల్సి ఉంది. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తర్వాత, పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేస్తారు. పార్లమెంట్‌లో ఆమోదం పొందిన తర్వాత, రాష్ట్రపతి సంతకంతో అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటిస్తూ అధికారికంగా గెజిట్ రిలీజ్ కానుంది.అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే..ప్రజల్లో ఉన్న అయోమయానికి చెక్ పెట్టడంతో పాటు ఇన్వెస్టర్లలో నమ్మకం కలగనుంది. డిసెంబర్‌లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో అమరావతి బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఇదే జరిగితే అమరావతికి రాజముద్ర వేస్తూ..కొత్త ఏడాదిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

# సౌత్ కు దొరికిన కొత్త అందం



టాలీవుడ్ లో హీరోయిన్ల కొరత ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది. కొత్త ముఖాలు వస్తుంటాయి, కానీ అందులో నిలదొక్కుకునే వారు చాలా తక్కువ. కేవలం గ్లామర్ ఉంటే సరిపోదు, దానికి తగ్గ నటన కూడా తోడవ్వాలి. ఇప్పుడు ఇండస్ట్రీలో సరిగ్గా ఇదే పాయింట్ మీద ఒక పేరు గట్టిగా వినిపిస్తోంది. ఆమె మరెవరో కాదు, భాగ్యశ్రీ బోర్సే. తక్కువ టైమ్ లోనే తనకంటూ ఒక స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంటూ దూసుకుపోతోంది.రీసెంట్ గా వచ్చిన 'కాంత', 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమాలు ఆమె కెరీర్ గ్రాఫ్ ను ఒక్కసారిగా మార్చేశాయి. సాధారణంగా ముంబై నుంచి వచ్చిన హీరోయిన్లకు మన నేటివిటీ పట్టుకోవడం కష్టం. కానీ భాగ్యశ్రీ మాత్రం పక్కా తెలుగు పల్లెటూరి అమ్మాయిలా కనిపించడం ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. గ్లామర్ డాల్ గా మాత్రమే కాకుండా, ఎమోషనల్ సీన్స్ లోనూ ఆమె పండించిన హావభావాలు చూసి జనాలు ఫిదా అవుతున్నారు.కొత్తగా వచ్చిన వారికి స్టార్ హీరోల పక్కన నటించడం అంటే కొంచెం భయంగానే ఉంటుంది. పైగా రవితేజ, దుల్కర్ సల్మాన్, రామ్ పోతినేని లాంటి ఎనర్జిటిక్ స్టార్స్ పక్కన స్క్రీన్ షేర్ చేసుకోవడం అంత ఈజీ కాదు. కానీ భాగ్యశ్రీ మాత్రం వారి ఎనర్జీకి ఏమాత్రం తగ్గకుండా చాలా కాన్ఫిడెంట్ గా నటించింది. సీనియర్ హీరోల ప్రజెన్స్ ఉన్నా, తన పాత్ర వరకు న్యాయం చేస్తూ ప్రత్యేకంగా కనిపించడం ఆమెలోని ప్రతిభకు నిదర్శనం.తెలుగు తెరకు అందం, అభినయం కలబోసిన హీరోయిన్ల అవసరం ఎప్పుడూ ఉంది. గతంలో శ్రీదేవి, సౌందర్య, అనుష్క, సమంత లాంటి వారు ఆ స్థాయిని సెట్ చేశారు. ఈ మధ్య కాలంలో ఆ గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పుడు భాగ్యశ్రీ ఎంచుకుంటున్న పాత్రలు, ఆమె నటన చూస్తుంటే.. భవిష్యత్తులో ఆ లోటును భర్తీ చేసే సత్తా ఆమెకు ఉందనిపిస్తోంది. కేవలం పాటల కోసమే కాకుండా, పర్ఫార్మెన్స్ కు స్కోప్ ఉన్న పాత్రలే ఆమెను వెతుక్కుంటూ వస్తున్నాయి.సోషల్ మీడియాలో కూడా ఇప్పుడు ఈ బ్యూటీకి ఫాలోయింగ్ పెరిగింది. గత రెండు సినిమాల్లో ఆమె నటన చూసిన నెటిజన్లు, సౌత్ సినిమాకు దొరికిన కొత్త ఫేస్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. డిజిటల్ ప్లాట్ ఫామ్స్ లో ఆమె వీడియోలకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే, ఆడియెన్స్ ఆమెను ఎంతగా ఓన్ చేసుకున్నారో అర్థమవుతుంది.కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి గుర్తింపు రావడం నిజంగా గ్రేట్. అయితే దీన్ని నిలబెట్టుకోవడంలోనే అసలైన సవాలు ఉంటుంది. ప్రస్తుతం ఆమె కథలను ఎంచుకుంటున్న విధానం చూస్తుంటే, లాంగ్ రన్ లో ఒక మంచి ఆర్టిస్ట్ గా మారుతుందనే నమ్మకం కలుగుతోంది. గ్లామర్, పర్ఫార్మెన్స్ రెండింటినీ బ్యాలెన్స్ చేసుకుంటూ వెళ్తే, రాబోయే రోజుల్లో టాలీవుడ్ లో భాగ్యశ్రీ హవా నడవడం ఖాయం.



**తారా సుతారియా గోల్డెన్ అవర్ గ్లామర్‌లో అబ్బురపరిచింది**

## యాషెస్ టెస్ట్ కాదు వన్డే: రెండో టెస్టులో రెచ్చిపోయి ఆడుతున్న ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా



**పబ్లిక్ వ్యూ డెస్క్:** ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్టులో ఫ్యాన్స్ కు ఫుల్ కిక్ లభిస్తోంది. ఎవరూ తగ్గేదే లేదన్నట్టుగా చెలరేగి ఆడుతున్నారు. ఆడుతుంది టెస్ట్ కాదు వన్డే అన్నట్టు ఒకరిని మించి మరొకరు దూకుడుగా ఆడుతున్నారు. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 5 రన్ రేట్ తో బ్యాటింగ్ చేసి ఆశ్చర్యానికి గురి చేస్తే సొంత గడ్డపై మేము కూడా తగ్గేదే లేదన్నట్టు ఆస్ట్రేలియా అంతకు మించి అగ్రెస్సివ్ గా బ్యాటింగ్ చేస్తూ ఫ్యాన్స్ కు ఫీస్ట్ అందించింది. తొలి రోజు ఇంగ్లాండ్ వేగంగా ఆడితే.. రెండో రోజు ఆసీస్ ఆధిపత్యాన్ని చూపించింది. బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో రెండో రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్ల నష్టానికి 378 పరుగులు చేసింది. క్రీజ్ లో అలెక్స్ క్యారీ (45), మైకేల్ నజీర్ (15) ఉన్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో ఆధిక్యంలో ఉన్నారు. చేతిలో నాలుగు వికెట్లు ఉండడంతో ఆసీస్ చేతిలోనే మ్యాచ్ ఉంది. ఇంగ్లాండ్ ను ఆలౌట్ చేసి రెండో రోజు తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ ఇన్నింగ్స్ ధాటిగా ఆరంభించింది. జేక్ వెదరాల్డ్, ట్రావిస్ హెడ్ తొలి వికెట్ కు 13 ఓవరాల్లోనే 77 పరుగులు జోడించారు. కాసేపాటికీ వీరిద్దరూ ఔటైనా లబుషేన్, స్మిత్ కలిసి ఇన్నింగ్స్ వేగం తగ్గకుండా చూశారు. ఓ వైపు వికెట్ కాపాడుకుంటూనే మరోవైపు దూకుడుగా ఆడారు.

వీరిద్దరి తర్వాత వచ్చిన గ్రీన్, క్యారీ కూడా 80 పైగా స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేయడం విశేషం. దీంతో రెండో రోజు ఆస్ట్రేలియా 73 ఓవరాల్లోనే 378 పరుగులు చేసింది. అంతకముందు తొలి రోజు ఇంగ్లాండ్ కూడా ఫాస్ట్ గా ఆడింది. ఓ వైపు వికెట్లు పడుతున్నా వచ్చినవారు వచ్చినట్టు బ్యాట్ ఝులిపించారు. జట్టులోని ప్రతి ఒక్కరూ 60 పైగా స్ట్రైక్ రేట్ తో పరుగులు రాబట్టారు. రూట్ (138) సెంచరీతో పాటు క్రాలీ (76) హాఫ్ సెంచరీ చేయడంతో ఇంగ్లాండ్ తమ తొలి ఇన్నింగ్స్ లో 334 పరుగులకు ఆలౌట్ అయ్యారు. 74 ఓవర్లలోనే ఇంగ్లాండ్ ఈ స్కోర్ కొట్టడం విశేషం. మిచెల్ స్టార్క్ కు 6 వికెట్లు దక్కాయి. ఇరు జట్ల జోరు చూస్తుంటే మ్యాచ్ ఐదో రోజుకు వెళ్లడం అనుమానంగానే కనిపిస్తోంది.

## ఎప్పుడు తగ్గాలో ఎప్పుడు వేగంగా ఆడాలో కేఎల్ రాహుల్‌కు తెలుసు: డేల్ స్టెయిన్

- అతను మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగితే కచ్చితంగా శతకాలు సాధిస్తాడని ధీమా
- కేఎల్ రాహుల్‌కు ఎప్పుడు ఎలా ఆడాలో బాగా తెలుసని ప్రశంస
- ప్రస్తుతం ఆడుతున్న స్థానాల్లో ఎలాంటి పాత్ర పోషించాలో కూడా తెలుసని వ్యాఖ్య

**పబ్లిక్ వ్యూ డెస్క్:** టీమిండియా ఆటగాడు కేఎల్ రాహుల్‌కు ఎప్పుడు నెమ్మదిగా ఆడాలో, ఎప్పుడు వేగంగా ఆడాలో బాగా తెలుసని దక్షిణాఫ్రికా మాజీ ఫాస్ట్ బౌలర్ డేల్ స్టెయిన్ అన్నాడు. బ్యాటింగ్‌లో నిలకడ ప్రదర్శిస్తున్న అతడిపై ప్రశంసలు కురిపించాడు. కేఎల్ రాహుల్‌కు ఎలా ఆడాలో బాగా తెలుసని, ఒకవేళ అతను మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగితే కచ్చితంగా సెంచరీలు సాధించగలడని అభిప్రాయపడ్డాడు. అదే సమయంలో ప్రస్తుతం అతడు ఆడుతున్న స్థానాల్లో జట్టు కోసం తాను ఎలాంటి పాత్ర పోషించాలో కూడా తెలుసని పేర్కొన్నాడు. రెండు వన్డేలలో అతడు అర్ధ శతకాలు సాధించాడని స్టెయిన్ గుర్తుచేశాడు. ఎప్పుడు ఎలా ఆడాలనే విషయంపై అతడికి ఒక అవగాహన ఉందని తెలిపాడు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో ఇరు జట్లు చెరో మ్యాచ్‌లో విజయం సాధించాయి. తొలి వన్డేలో భారత్ విజయం సాధించగా, రెండో వన్డేలో దక్షిణాఫ్రికా గెలుపొందింది. దీంతో సిరీస్ 1-1తో సమంగా నిలిచింది. ఈ రెండు మ్యాచ్‌లలోనూ కేఎల్ రాహుల్ అర్ధ సెంచరీలతో రాణించాడు. మొదటి వన్డేలో 56 బంతుల్లో 60 పరుగులు, రెండో వన్డేలో 43 బంతుల్లో 66 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.



## 2027 వన్డే వరల్డ్ కప్ టాప్-4 ఎవరో చెప్పిన అశ్విన్.. ఏకంగా కెప్టెన్‌నే పక్కన పెట్టాడు



**పబ్లిక్ వ్యూ డెస్క్:** 2027 వన్డే వరల్డ్ కప్ సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. 24 ఏళ్ళ తర్వాత సౌతాఫ్రికా తొలిసారి వన్డే వరల్డ్ కప్ కు ఆతిథ్యమివ్వనుంది. సౌతాఫ్రికాలోని మొత్తం ఎనిమిది నగరాల్లో 44 మ్యాచ్‌లు.. మరో 10 మ్యాచ్‌లకు జింబాబ్వే, నమీబియా ఆతిథ్యమిస్తాయిని సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు కన్ఫార్మ్ చేసింది. ఈ మెగా టోర్నీ కోసం టీమిండియా ఇప్పటి నుంచే ప్రణాళికలు ప్రారంభించింది. ఒకటి రెండు స్థానాలు తప్పితే దాదాపు ప్లేయింగ్ 11 ఖరారైంది. మరో రెండు ఏళ్ళ తర్వాత జరగబోయే ఈ వన్డే వరల్డ్ కప్ లో టీమిండియా టాప్-4 ఆటగాళ్లు ఎవరో అశ్విన్ తన ప్రిడిక్షన్ తెలిపాడు. అశ్విన్ మాట్లాడుతూ ఇలా అన్నాడు.. " 2027 వరల్డ్ కప్ కు ఇండియా సౌతాఫ్రికా వెళ్తుంది. అప్పుడు శ్రేయాస్ అయ్యర్ జట్టులోకి తిరిగి వస్తాడు. అతడు చాలా క్వాలిటీ ప్లేయర్. నాలుగో స్థానంలో ఆడడానికి అర్హుడు. టాపార్డర్ లో రోహిత్, కోహ్లీతో పాటు రుతురాజ్ గైక్వాడ్ ఖచ్చితంగా ఉండాలి. ఓపెనర్లు ఎవరో నాకు తెలియదు. నా అభిప్రాయం ప్రకారం కోహ్లీ, రోహిత్ ఇన్నింగ్స్ ఆరంభించాలి. కోహ్లీ ఎందుకు ఇన్నింగ్స్ ఓపెన్ చేయకూడదు. టీ20 క్రికెట్ లో విరాట్ ఓపెనర్ గా మనం చూశాం. గైక్వాడ్ మూడో స్థానంలో.. శ్రేయాస్ అయ్యర్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయాలి". అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. ఈ సందర్భంగా గైక్వాడ్ బ్యాటింగ్ పై అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. "గైక్వాడ్ దగ్గర చాలా షాట్స్ ఉన్నాయి. అతనుపేస్ బౌలింగ్ బాగా ఆడతాడు. స్పిన్నర్లపై ఆధిపత్యం చూపిస్తాడు. చాలా తెలివిగా ఆడతాడు. వన్డేల్లో 4వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి అతను నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. శ్రేయాస్ తిరిగి వచ్చినప్పుడు కూడా రుతురాజ్‌కు ప్లేయింగ్ 11 లో ఉండాలి. టీమిండియా తరపున భవిష్యత్ లో ఎక్కువ కాలం ఆడగలిగే ప్లేయర్లలో అతనొకడు". అని ఈ దిగ్గజ స్పిన్నర్ చెప్పుకొచ్చాడు. 2027 వరల్డ్ కప్ లో అశ్విన్ టాప్-4లో ప్రస్తుత టీమిండియా వన్డే కెప్టెన్ శుభమాన్ గిల్ కు ఛాన్స్ ఇవ్వకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 2027 వరల్డ్ కప్ లో ఈ సారి మొత్తం 14 జట్లకు ఐసీసీ అవకాశం కల్పించింది. ఈ మెగా టోర్నీ 2003 తరహాలో జరుగుతుందని స్పష్టం చేసింది. మొత్తం 14 జట్లు రెండు గ్రూప్ లుగా విభజించబడతాయి. గ్రూప్-ఏ లో ఏడు జట్లతో పాటు గ్రూప్-బి మరో ఏడు జట్లు లీగ్ మ్యాచ్ లు ఆడతాయి. రెండు గ్రూప్స్ లో టాప్-3 లో నిలిచిన సూపర్-6 కు అర్హత సాధిస్తాయి. సూపర్ సిక్స్ లో ఒక్కో టీం మిగిలిన జట్లతో ఒక్కో మ్యాచ్ చొప్పున మొత్తం 5 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. టాప్- 4లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్ కు అర్హత సాధిస్తాయి. ఇక సెమీ ఫైనల్ లో గెలిచిన జట్లు రెండు జట్లు టైటిల్ కోసం ఫైనల్లో తలపడతాయి.

On behalf of Published and owned by CHIRIKI LOKESWARA RAO , Published at D.NO: 12-132, B.C. COLONY, VILLAGE PARAWADA, POST & MANDAL, ANAKAPALLI DIST, ANDHRA, ANDHRAPRADESH -531021. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, FLAT.NO: 504, BHARAT TOWERS, 5TH LANE, DWARAKA NAGAR, DISTRICT VISAKHAPATNAM, ANDHRAPRADESH-530018. Editor: CHIRIKI LOKESWARA RAO, (Responsible for selection of news under the PRB Act ) PRGI No: APTEL/2023/88653